ప్రజాశక్తి

బుధవారం 26 నవంబర్ 2025

8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

నిరసనకు కార్మిక సంఘాలు సన్నద్ధం

● నేడు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా, రైతుల సమస్యలపై ఆందోళనలు

● విజయవాడ, మచిలీపట్నంలో ర్యాలీ, బహిరంగ సభలు

ప్రజాశక్తి - విజయవాడ : ఉద్యోగులు, కార్మికులు చేసిన అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను యాజమాన్యాలకు, కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొస్తూ ఈనెల 20న కేంద్రంలోని మోడీ-బిజెపి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో కార్మిక, ఉద్యోగ వర్గాల్లో ఆందోళన ప్రారంభమైంది. లేబర్ కోడ్‌ల కారణంగా అన్ని రంగాల్లో పని చేస్తున్న కార్మికులకు, ఉద్యోగ వర్గాల వారికి ఇక నుంచి సంఘం పెట్టుకోవడానికి అవకాశం ఉండదు. సమ్మె చేసేందుకు వీలుండదు. యజమాని-కార్మికుల మధ్య బేరసారాలుండవు. ముఖ్యంగా ఉద్యగ భద్రత పూర్తి ప్రమాదంలో పడుతుంది. ఇక నుంచి పర్మినెంట్ ఉద్యోగాల స్థానంలో నిర్ణీత కాలపు ఉద్యోగాల నియామకాలు మాత్రమే ఉంటాయి. ఇప్పటి వరకు కార్మికుల పక్షాన ఎంతో కొంత పని చేసిన కార్మికశాఖ ఇక నుంచి కేవలం ఒక 'ఫెసిలిటేటర్'గా మాత్రమే వ్యవహరిస్తుంది. ఈ శాఖకు ఎటువంటి అధికారాలుండవు. ఒక ఫ్యాక్టరీలో యజమాని-కార్మికుల మధ్య ఏదైనా సమస్య తలెత్తితే కార్మికశాఖ వారు సంయుక్త సమావేశం నిర్వహించే అవకాశం ఇక నుంచి ఉండదు. యజమాని వైపే కార్మికశాఖ పని చేస్తుంటుంది. 300 మందిలోపు పని చేస్తున్న ఫ్యాక్టరీగానీ, కంపెనీగానీ మరేదైనా సంస్థలోని ఉద్యోగ, కార్మికులను భర్తీ చేసుకోవడం, తొలగించడం అనేది యజమాని ఇష్టానికే ప్రభుత్వం వదిలేస్తుంది. ఉద్యోగులను, కార్మికులను కట్టుబానిసలుగా మార్చే ఈ లేబర్ కోడ్‌లతో కార్మికులకు లాభమేనని కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వాలు నమ్మబలుకుతున్నాయని కార్మిక సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రమాదకరమైన లేబర్ కోడ్‌ల నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా నిరసనలకు కేంద్ర కార్మిక సంఘాలు సిద్ధమయ్యాయి.

నేడు భారీ ర్యాలీలు, సభలు

కేంద్రంలోని బిజెపి-మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ల నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని, రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం విజయవాడ, మచిలీపట్నంలో భారీ ర్యాలీ, అనంతరం సభ జరగనున్నాయి. రైతు సంఘాల సమన్వయ కమిటీ, కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఉదయం 10 గంటలకు విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి ర్యాలీ ప్రారంభమవుతుంది. ఈర్యాలీ ధర్నా చౌక్ వరకు సాగుతుంది. అనంతరం అక్కడే సభ జరుగుతుంది. అలాగే మచిలీపట్నం కోనేరు సెంటరు నుండి బస్టాండ్ వరకు ర్యాలీ, అనంతరం అక్కడ సభ జరుగుతాయి. ఈ కార్యక్రమాల్లో అన్ని కేంద్ర కార్మిక సంఘాల నేతలతోపాటు రైతు, కౌలు రైతు సంఘాల నేతలు పాల్గొంటారని సిఐటియు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సి హెచ్.శ్రీనివాస్, కళ్లం వెంకటేశ్వరరావు, మాదల వెంకటేశ్వరరావు తెలిపారు.

డ్వాక్రా గ్రూపు నిధుల స్వాహాపై ఫిర్యాదులు

'మనడబ్బు మనలెక్కలు'లో లావాదేవీలపై అవగాహన

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

'డ్వాక్రా గ్రూపు సభ్యులు చేసిన పొదుపు మొత్తాలు, బ్యాంకుల్లో తీసుకున్న రుణాలకు చెల్లించిన మొత్తాలను కొందరు గ్రూపు లీడర్లు, బుక్ కీపర్లు బ్యాంకుల్లో జమ చేయకుండా స్వాహా చేస్తున్నారు. ఇటీవలకాలంలో ఇటువంటి మోసాలు భారీగా వెలుగు చూస్తున్నాయి. విచారణలో స్వాహాచేసినట్లు రుజువైనా నగదును రికవరీ చేయడం అధికారులకు సమస్యగా మారుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ గ్రూపు లీడర్, బుక్ కీపర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. తాజాగా ప్రభుత్వం తీసుకువచ్చిన 'మనడబ్బు మన లెక్కలు' కార్యక్రమంపై డ్వాక్రా గ్రూపు సభ్యులకు అవగాహన కల్పించి అక్రమాలకు చెక్ పెడతామని జిల్లా అధికారులు చెబుతున్నారు.

వెలుగు చూసిన అక్రమాలు

మచిలీపట్నం మండలం జొన్నలవారి మోడీ గ్రామంలో శ్రీగణేష్ గ్రూపు సభ్యులు బ్యాంకు రుణానికి చెల్లించిన రూ.7.50 లక్షలకుపైగా నగదును బ్యాంకులో జమ చేయలేదు. ఈ గ్రామంలోని మరో 11 గ్రూపుల స్త్రీ నిధి నగదు కూడా బ్యాంకులో జమ కాలేదు. ఆయా గ్రూపుల బుక్ కీపర్ ఎస్ ప్రసన్న లక్ష్మి, శ్రీగణేష్ గ్రూపులీడర్ ఎ.వీరమ్మ నగదు దుర్వినియోగం చేసినట్లు అధికారులు గుర్తించారు. పెనమలూరులో ఐదో నంబర్ విలేజ్ ఆర్గనైజేషన్ పరిధిలో 15 గ్రూపులు చెల్లించిన రూ.25 లక్షలు బుక్ కీపర్ సునీతారాణి దుర్వినియోగం చేసినట్లు గుర్తించారు. పమిడిముక్కల మండలం ఐనంపూరు గ్రామంలో బుక్‌కీపర్ గంగాభవానీ రూ.7.60 లక్షల స్వాహా చేశారని అధికారులు లెక్కలు తేల్చారు. ఈ మూడు ఘటనల్లో డబ్బులు స్వాహా చేసినట్లు గుర్తించిన తర్వాత బుక్ కీపర్లను పక్కనపెట్టారు. అయితే వారి నుండి నగదు రికవరీ అధికారులకు సమస్యగా మారింది. మండల కేంద్రమైన అవనిగడ్డకు చెందిన మరియమ్మ, భాగ్యశ్రీ, యాసిన్ గ్రూపుల సభ్యులు చెల్లించిన నగదు రూ.18 లక్షలు కూడా బ్యాంకులో జమ కాలేదు. కోడూరు మండలం జరుగువానిపాలెంలో పార్వతీగ్రూపు సభ్యులు చెల్లించిన లక్ష రూపాయల నగదు వ్యక్తిగత ఖాతాకు మళ్లింది. గన్నవరం మండలం బుద్ధవరం గ్రామంలో డ్వాక్రా గ్రూపుల నుంచి బుక్ కీపర్ రూ.25 లక్షల వరకు అదనంగా వసూలు చేశారని తాజాగా జరిగిన సమస్యల పరిష్కార వేదిక 'మీ కోసం'లో ఫిర్యాదు చేశారు.

అవినీతిపై ఆడిట్ !

కృష్ణాజిల్లాలో 30 వేల డ్వాక్రా గ్రూపుల్లో 3 లక్షల మంది సభ్యులుగా ఉన్నారు. కోవిడ్ సమయంలో సభ్యులు చెల్లించిన నగదు బ్యాంకుల్లో జమ చేయలేదని పెద్ద మొత్తంలో ఆరోపణలు వచ్చాయి. గ్రూపులు తీసుకున్న రుణాలు, చెల్లించిన పొదుపు తదితర అంశాలపై ఆడిట్ నిర్వహించి అక్రమాలకు పాల్పడిన వారి నుంచి నగదు రికవరీ చేశారు. తాజాగా అక్రమాలపై అనేక గ్రూపుల వారు ఫిర్యాదు చేస్తున్నానే ఉన్నారు.

పారదర్శకతకు 'మనడబ్బు, మన లెక్కలు'

వై. హరిహరనాథ్, డిఆర్‌డిఎ పీడీ కృష్ణాజిల్లా

గ్రూపు సభ్యులు చేసిన ఫిర్యాదులపై విచారణ నిర్వహిస్తున్నాం. అవినీతికి పాల్పడిన వారి నుంచి డబ్బులు రికవరీ చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. అవినీతిని అరికట్టేందుకు, గ్రూపుల్లో పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం 'మనడబ్బు మనలెక్కలు' యాప్‌ను తీసుకు వచ్చింది. డ్వాక్రా సభ్యులందరి మొబైల్‌లో ఎండిఎం యాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తున్నాం. సంఘాల స్థాయిలో జరుగుతున్న రుణాల చెల్లింపుల లావాదేవీలను గ్రూపు సభ్యులు ఎప్పటికప్పుడు యాప్‌లో పరిశీలించుకోవచ్చు. గూగుల్‌పే, ఫోన్ పే ద్వారా స్త్రీ నిధి రుణాలను నేరుగా చెల్లించేందుకు డిజిటల్ యాప్‌ను ప్రభుత్వం తీసుకు వచ్చింది. అసలు, వడ్డీ, చెల్లించాల్సిన మొత్తం, కాలపరిమితి, నెల వాయిదాలు వంటి వివరాలు ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. ఈ రెండు యాప్‌లపై గ్రూపు సభ్యులందరికీ అవగాహన కల్పిస్తున్నాం.

12 నుండి బిజినెస్ ఎక్స్‌పో

లోగో ఆవిష్కరణలో మంత్రి పార్థసారథి

ప్రజాశక్తి - విజయవాడ బ్యూరో : ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 12,13,14 తేదీల్లో బిజినెస్ ఎక్స్ పో నిర్వహించనున్నట్లు రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మూడు రోజులపాటు విజయవాడ ఎస్ ఎస్ కన్వెన్షన్‌లో జరిగే బిజినెస్ ఎక్స్‌పో బ్రోచర్, ఏపీ లోగోను ఆయన మంగళవారం గుణదలలోని హోటల్ హయత్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలతో ముందుకు వెళుతోందన్నారు. శాంతియుత వాతావరణంలో రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు, రాష్ట్రంలో పెట్టేందుకు ముందుకు వచ్చే వారి కోసం అనేక రాయితీలతో కొత్తగా పారిశ్రామిక పాలసీలను ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. నూజీవీడు లాంటి అభివద్ధి చెందుతున్న పట్టణాల్లో పరిశ్రమల స్థాపనకు అనేక సానుకూల అంశాలు, మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బిజినెస్ ఎక్స్‌పో వేదికలో కొత్త ఉత్పత్తులను ఆవిష్కరించడం, పర్యాటక రంగం, ఫుడ్ ప్రాసెసింగ్, హాస్పిటాలటీ వంటి సెక్టార్లు ఉంటాయన్నారు. సెమినార్ల నిర్వహణ ఉంటాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనేకరకాల ఉత్పత్తులను ఈ వేదిక ద్వారా ప్రమోట్ చేయనున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు పొట్లూరి భాస్కరరావు, జనరల్ సెక్రటరీ రావూరి సుబ్బారావు, కోశాధికారి ఎస్.అక్కయ్య నాయుడు, ఏపీ స్టార్ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్వీ స్వామి పాల్గొన్నారు.

లోగోను ఆవిష్కరిస్తున్న మంత్రి పార్థసారథి

మద్దతు ధరకు మొక్కజొన్న పెసలు కొనుగోలు

రైతు, కౌలు రైతు సంఘాల నేతలకు కలెక్టర్ హామీ

ప్రజాశక్తి - విజయవాడ : మార్క్‌ఫెడ్ అధికారులను రంగంలోకి దించి రైతుల వద్ద నుండి మొక్కజొన్న, పెసలును ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ హామీ ఇచ్చారు. ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు. రైతులు పండించిన మొక్కజొన్న, పెసలును మార్క్‌ఫెడ్ ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరుతూ కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశకు రైతు, కౌలు రైతు సంఘాల నేతలు వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ లక్ష్మీశను రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వి.ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ సోమవారం కలిశారు. ఈసందర్భంగా పివి.ఆంజనేయులు మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓవైపు ప్రకృతి వైపరీత్యాలతో, మరోవైపు పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక మొక్కజొన్న, పెసర రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

ప్రభుత్వానికి ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ సరెండర్

● విధుల నిర్వహణలో తీవ్ర అలసత్వానికి చర్యలు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలు, కార్యక్రమాలకు సంబంధించిన, విస్తత ప్రజా ప్రయోజనాలతో ముడిపడిన పనుల పురోగతిలో నిర్లక్ష్యాన్ని, జాప్యాన్ని సహించేది లేదని కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. జల్ జీవన్ మిషన్‌తోపాటు వివిధ ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాల అమల్లో తీవ్ర అలసత్వం ప్రదర్శించినట్లు గుర్తించినందున, లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమవుతున్నందున ఎన్‌టిఆర్ జిల్లా గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎస్.విద్యాసాగర్‌ను ప్రభుత్వానికి సరెండర్ చేసినట్లు తెలిపారు. జిల్లా పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజినీర్‌కు ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్ఛార్జి ఎస్ఇగా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం పరిధిలో వివిధ ప్రాజెక్టుల పనులకు అదనపు నిధులను మంజూరు చేసినప్పటికీ వాటిని ముందుకు తీసుకెళ్లడంలో విద్యాసాగర్ విఫలమయ్యారని పేర్కొన్నారు. ఆకాంక్షిత బ్లాకుల కీలక ప్రగతి సూచికల పురోగతి విషయంలోనూ పనితీరు సరిగా లేదని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధన దిశగా స్పష్టమైన రోడ్‌మ్యాప్‌తో, కార్యాచరణతో నిబద్ధతతో కషిచేస్తున్న తరుణంలో అధికారుల అలసత్వాన్ని ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

వార్త 2లో

ఆర్‌టిఐహెచ్-పిబి సిద్ధార్థ కళాశాల మధ్య ఎంఒయు

ఆర్‌టీఐహెచ్-పిబి సిద్ధార్థ కళాశాల మధ్య ఎంఒయు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆవిష్కరణల ఆధారిత విద్యా భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)-విజయవాడ, పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మధ్య మంగళవారం పరస్పర అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదిరింది. ఈసందర్భంగా ఆర్‌టీఐహెచ్-విజయవాడ సీఈవో జి.కృష్ణన్ కళాశాలలో జరిగిన ఇంటరాక్టివ్ సెషన్‌లో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కొత్త ఆవిష్కరణలు దిశగా విద్యార్థులను ప్రోత్సహించడం, సరైన మార్గనిర్దేశనం అందించడం, శిక్షణ కార్యకలాపాలు తదితరాలకు ఈ ఎంవోయూ దోహదం చేస్తుందన్నారు.

వీనుల విందుగా నిరంజన్ గాత్ర కచేరీ

విజయవాడ : స్థానిక దుర్గాపురంలోని శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత కళాశాల ఆవరణలో శ్రీ సద్గురు సంగీత సభ 32వ వార్షిక సంగీత మహోత్సవాల రెండో రోజు మంగళవారం రాత్రి గాత్ర కచేరీ అత్యంత ఆసక్తిదాయకంగా, వీనుల విందుగా జరిగింది. కార్యక్రమంలో "విద్వాన్" నిరంజన్ దిండోడి అద్భుతంగా ఆలపించిన పలు కీర్తనలకు "విదూషి" మంతా శ్రీరమ్య (వయోలిన్), ఎం.ఎస్.కళ్యాణ రామన్ (మదంగం), ఎస్.ఏ.ఫణిభూషణ్ (ఘటం) సహకారం ఎంతో చక్కగా నప్పింది. మహావైద్యనాథ శివన్ రచన- పంకజాక్షి... (అట తాళం.. కాంభోజి రాగం), త్యాగరాజ స్వామి రచనలు- మేరు సమాన... (మాయా మాళవ గౌళ రాగం.. ఆది తాళం), బోవ భారమా.. (ఆది తాళం.. బహుధారి రాగం), రక్ష బెట్టరే.. (ఆది తాళం.. భైరవి రాగం), శ్యామశాస్త్రి రచన- తల్లీ నిన్ను... (కల్యాణి రాగం.. మిశ్ర చాపు తాళం) ఇత్యాది కీర్తనలను ప్రేక్షకులు శ్రద్ధగా ఆలకించారు. తొలుత "సభ" అధ్యక్షులు, ప్రముఖ సి.ఎ. ఈనాటి కార్యక్రమ వితరణశీలి బి.వి.ఎస్.ప్రకాష్ జ్యోతి ప్రజ్వలన గావించారు. కార్యదర్శి గౌరీనాథ్, కోశాధికారి సుబ్రహ్మణ్యం, గాయత్రి తదితరులు కార్యక్రమాన్ని సమన్వయపరిచారు.

ఆహ్లాదకరంగా సినీ సంగీత కచేరీ

విజయవాడ: "అనిత ఆర్ట్స్" ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఆశీష్ స్టూడియోస్ లో "పాట పాడుదాం-5" తెలుగు సినీ సంగీత విభావరి ఆహ్లాదకరంగా జరిగింది. ప్రముఖ ఔత్సాహిక గాయనీ గాయకులు గొర్రెపాటి పవన్ కుమార్ (టీం లీడర్), సంగీత సామ్రాట్ టి.శ్రీనివాసరెడ్డి (గుంటూరు), వడ్డాది కామేశ్వరి, శివశర్మ, డి.పద్మజ, శివ శంకరరావు (వివిసి), లక్ష్మీ తులసి, ఎం మీరాకుమారి, సిరి మోక్ష తదితరులు పాడిన వివిధ సినిమాల్లోని హిట్ సాంగ్స్ ప్రేక్షకుల్ని అలరించాయి. ప్రసాదరెడ్డి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. స్టూడియోస్ అధినేత సూర్య ట్రాక్స్ నప్పింది.

పేరు మార్పు/సవరణ

నేను శర్దా (Sharda), W/o మొహమ్మద్ రషిద్, నివాసం: డోర్ నెం.41-1/2-27, ద్వారాక నగర్, నిర్మల శిశు భవన్ దగ్గర, కృష్ణలంక, విజయవాడ.

ప్రస్తుతం నా యొక్క ఆధార్‌లో నా పేరు శర్దా అని తప్పుగా నమోదు కాబడినది. ఇప్పుడు ఓటర్ కార్డు ప్రకారం పేరు మార్పు చేసుకొనగా **మహమ్మద్ శారద W/o మహమ్మద్ రషిద్ (MOHAMMAD SARADA, W/o MOHAMMAD RASHID)** గా మార్పు చేయుట జరుగు తుంది. కావున నేటినుండి నా పేరు **మహమ్మద్ శారద** గా పిలవబడును. ఆధార్‌లో మార్పు కొరకు.

పేరు మార్పు/సవరణ

నేను దిల్షాద్ ఖానం అమర్తలూరి, W/o అమర్తలూరి శ్యామ్ బాబు, నివాసం: డోర్ నెం.49-1-49, ESI బస్టాప్ దగ్గర, గుణదల, విజయవాడ

ప్రస్తుతం నా యొక్క ఆధార్‌లో నా పేరు దిల్షాద్ ఖానం అమర్తలూరి అని నమోదు కాబడినది. ఇప్పుడు పేరు మార్పు/సవరణ చేయగా **ఖానుమ్ దిల్‌షాద్, D/o ఖాన్ ఫిరోజ్ (KHANUM DILSHAD, D/o KHAN FIROZ)** గా మార్పు చేయుట జరుగుతుంది. నేటి నుండి నా పేరు **ఖానుమ్ దిల్‌షాద్** గా పిలవబడును. ఆధార్‌లో మార్పు కొరకు.

పేరు మార్పు

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ వాస్తవ్యులు మహంకాళి రుతిక్ నాగ వీర వెంకట సత్యనారాయణ (పాత పేరు) తండ్రి రామ కోటేశ్వరరావు, పదవ తరగతి సర్టిఫికెట్ ఆధారంగా **మహంకాళి రుతిక్** (కొత్త పేరు) గా మార్చుకోవటమైనది. ఎస్.ఎస్.సి.రోల్ నెం. 2513120642., పుట్టిన తేది 30-12-2010. ఆధార్ నెం. 3149817 57572. కావున యావన్మంది ప్రజానీకం **మహంకాళి రుతిక్** (కొత్త పేరు) గా పిలవగలరని తెలియజేయుచున్నాము.

ఇట్లు
మహంకాళి రుతిక్,
తండ్రి మహంకాళి రామ కోటేశ్వరరావు,
నందిగామ, ఎన్టీఆర్ జిల్లా.
సెల్ నెం. 8247581712

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్.నెం.183/2025

బిట్వీన్ :-
బూర్ల కనకదుర్గ ...వాది
మరియు
మాదాసి లక్ష్మి ...ప్రతివాది
ప్రతివాది:
మాదాసి లక్ష్మి, భర్త కొండలు, హిందూ, వయస్సు 55 సం॥. కె.సీతారామపురం గ్రామం, బాపులపాడు మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీరు పైన పేర్కొనిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అగుటకు గానూ వాయిదా ది. 08-12-2026వ తేదీన అయివున్నది. సదరు తేదీన ఉదయం 10:30 ని॥లకు శ్రీ పెకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ న్యాయవాది ద్వారా హాజరు అయ్యి మీ ఆక్షేపణలను తెలుపు కొనగలరు. లేనిచో మీ పరోక్షమునందు తీర్మానించుదురు.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారముగా)
ఇట్లు
వై.హరిబాబు, న్యాయవాది.
వీరవల్లి, బాపులపాడు మండలం,
కృష్ణాజిల్లా.
సెల్ నెం. 9848121485

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు (ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో
ఓ.యస్.నెం.73/2024

బిట్వీన్:
గోపూడి పెద వెంకట నారాయణ .....వాది
మరియు
బండి శివ .... ప్రతివాది
టు,
బండి శివ, తండ్రి.గోవింద్, ప్రభుత్వ ఉద్యోగి, పోలీస్ డిపార్ట్‌మెంట్, ఆఫీసు, నందిగామ పోలీస్ స్టేషన్, యన్.టి.ఆర్.జిల్లా.

పై నెంబరు దావా లో వాది తనకు రావాల్సిన ప్రామిసరీ నోటు బాకీ వసూలు కొరకు దాఖలు చేసిన దావా లో ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను ముట్టనందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీకోర్టువారు ది.26-11-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదారోజు ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినదిగా తెలియజేయడమైనది

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:26-11-2025

కె.ఎ.విల్సన్,
వాది తరపు అడ్వకేట్,
2/3బ్రాడీపేట, గుంటూరు.

ఒరిజినల్ పదవ తరగతి మార్కుల జాబితా పోయినది

కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం, వీరవల్లి మొఖాస గ్రామ పరిధిలోని, డోర్ నెం:16-273 గల వాస్తవ్యులు, దేవబత్తుల శ్రీనివాసరావు కుమార్తె దేవబత్తుల దివ్య అను నాయొక్క పదవ తరగతి ఒరిజినల్ మార్కుల జాబితా పోయినది. మార్కుల జాబితా నెం: 2612602576. జిరాక్స్ నిమిత్తం వీరవల్లి మా ఇంటి నుండి కడపకోల్లు సెంటర్‌కు వెళ్ళుచుండగా మార్గం మధ్యలో నా యొక్క పదవ తరగతి మార్కుల జాబితా కవర్‌లో నుండి జారి పడిపోయినది. వచ్చిన మార్గమంతా ఎంత వెదకినను, విచారించినను దొరకలేదు. ఎవరికైనను దొరికిన యెడల దిగువ ఫోన్ నెంబర్ కు సమాచారం ఇవ్వగలరు. **ఇట్లు**
దేవబత్తుల దివ్య
సెల్ నెం. 9573405491

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM- XII ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD
O.P. No. 132 of 2025

Between:
Yalam @ Kunja Maheswari & Others
... Petitioners
And
Mr. E. Sudheer Kumar & Others
... Respondents

To
1. Mr. E. Sudheer Kumar, S/o. Satyanarayana, Aged; 32 years, Occupation: Driver, R/o. H. No.6-74, Venkatagirigutta Village, Jaggayyapeta Mandal, Krishna District, AP State-521175.

NOTICE

Please take notice that in the above matter the petitioner had filed case against you Respondent No.1 for compensation for Rs.40,00,000/- and the same is posted for your appearance on 18-12-2025. You are advised to appear on **18-12-2025** at **10-30** a.m. before the said court either in person or through an Advocate failing which, the case will be decided exparte.

(BY THE ORDER OF THE COURT)
M/s. CHINTALA YADAIAH
R. ANJAIAH
CH. RAJU
D. SRIVIDHYA
Advocates
Place: Hyderabad.
23-78/11, 15 th Cross, R. K. Nagar, Anandbagh, Malkajgiri,Hyderabad-47.
9849269006, 9701814442
Date:25-11-2025

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు:

ఋణగ్రహీతలు: 1. శ్రీ జంపని విజయ్ కుమార్, తండ్రి: పాండురంగారావు, డి.నెం. 14-10-1/15, జెడి నగర్ 2, ఎలక్ట్రిసిటీ కాలనీ, విజయవాడ-520010. **2. శ్రీమతి జంపని శాంత కుమారి,** భర్త: జె. విజయ్ కుమార్, డి.నెం. 14-10-1/15, జెడి నగర్ 2, ఎలక్ట్రిసిటీ కాలనీ, విజయవాడ-520010.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ జంపని విజయ్ కుమార్ గారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్. ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001, సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **ది. 05-04-2021** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ద్వారా అందులో పేర్కొన్న సమయంలోగా బకాయిలు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది. మీరు ఆ నోటీసులో నిర్దేశించిన గడువులోగా దాన్ని పాటించడంలో విఫలం అయినందున అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6/8తో కలిపి **ది. 11-01-2022**న సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఈ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, మీరు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందే బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్నట్లుగా మీరు మీ ఆస్తిని విముక్తి చేసుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తి

షెడ్యూల్-ఎ: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ ఏరియా, పటమట సబ్ రిజిస్ట్రీ, పెనమలూరు మండలం, యనమలదలకుదురు గ్రామం, పంచాయతీ ఏరియా, రీ సర్వే నెం. 13, 20.00 చదరపు గజాలు (242.77 చదరపు గజాల నుండి అవిభక్త వాటా) గల శ్రీ విజయ సాయి రెసిడెన్సీ యొక్క యజమాని (శ్రీ జంపని విజయ్ కుమార్, తండ్రి: జంపని పాండురంగా రావు గారి పేరున కలదు. (అమ్మకపు దస్తావేజు డాక్యుమెంట్ నెం. 7127/2016 తేదీ 26.10.2016) **హద్దులు: తూర్పు:** పంచాయతీ రోడ్డు - 43.7 అడుగులు, **దక్షిణం:** గల్లీ బజార్ - 50.2 అడుగులు, **పడమర:** శ్రీనివాసరావు గారి ఆస్తి - 43.7 అడుగులు, **ఉత్తరం:** వెలగపూడి నాగేశ్వరరావు గారి ఆస్తి మొదలైనవి - 50.2 అడుగులు.

షెడ్యూల్-బి: పైన షెడ్యూల్-ఎ లో చూపబడిన స్థలంలో నిర్మించిన "శ్రీ విజయ సాయి రెసిడెన్సీ"లోని రెండవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్.3 కు సంబంధించిన మొత్తం ప్లింత్ ఏరియా 812.00 చదరపు అడుగులు, కామన్ ఏరియా 80.00 చదరపు అడుగులు, పార్కింగ్ 25.00 చదరపు అడుగులు. అన్ని సౌకర్యాలు మరియు సులభ హక్కులతో సహా. **హద్దులు: తూర్పు:** ఈ ఫ్లాట్ మరియు ఎస్.ఎఫ్.-2 మధ్య ఉమ్మడి గోడ, **దక్షిణం:** ఖాళీ స్థలం, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** లిఫ్ట్, కామన్ కారిడార్ & మెట్లు.

తేది: 19.11.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో ఆప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ ఆబ్లిగెంట్ (లు) : 1) మెస్సర్స్ శ్రీ వెంకట రమణ ట్రేడర్స్, ప్రో॥ రాంపల్లి శ్రీనివాస్, డి.నెం. 444/12, మెయిన్ రోడ్డు, ఆంధ్రాబ్యాంక్ ప్రక్కన, కంచికచర్ల - 521180. **2)** రాంపల్లి శ్రీనివాస్, తండ్రి : నాగాచారి, హెచ్.నెం. 9-99/1, వసంత కాలనీ, గొట్టుముక్కల రోడ్డు, కంచికచర్ల - 521180. **3.** రాంపల్లి ఈశ్వరమ్మ, భర్త : నాగాచారి, హెచ్.నెం. 9-99/1, వసంత కాలనీ, గొట్టుముక్కల రోడ్డు, కంచికచర్ల - 521180.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ శ్రీ వెంకట రమణ ట్రేడర్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 05-08-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 12-12-2023** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. వీడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 05-08-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖాపెట్టబడిన ఆస్తి వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి :

ఆస్తి - 1 : శ్రీమతి రాంపల్లి ఈశ్వరమ్మ, భర్త : నాగాచారి గారి పేరిట కంచికచర్ల గ్రామం మరియు మండలం, గొట్టుముక్కల రోడ్డు, రైస్ మిల్ రోడ్డు ఎదురుగా, సమీప డోర్ నెం. 9-66, ఆర్.ఎస్.నెం. 371/2ఎ, ప్లాట్ నెం. 7 వద్ద 327 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ రెసిడెన్షియల్ స్థలము. **హద్దులు : తూర్పు :** 20 లింకులు వెడల్పు రోడ్డు - 62 లింకులు, **పడమర :** 20 లింకుల వెడల్పు రోడ్డు - 64 1/2 లింకులు, **దక్షిణం :** వల్లపరపు వెంకటేశ్వర్లు గారికి చెందిన 107 లింకుల స్థలము, **ఉత్తరం :** 9 లింకుల వెడల్పు రోడ్డు - 107 లింకులు.

తేది : 21-11-2025 **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు:

1) శ్రీ పోతర్లంక సుధాకర్ (ఋణగ్రహీత), డోర్ నెం: 35-01-19, వాటర్ ట్యాంక్ రోడ్డు, గాంధీబొమ్మ సెంటర్, గిరిపురం, లబ్బీపేట, విజయవాడ-520010. **2) శ్రీమతి పోతర్లంక సుశీల (సహ-ఋణగ్రహీత),** డోర్ నెం: 35-01-19, వాటర్ ట్యాంక్ రోడ్డు, గాంధీ బొమ్మ సెంటర్, గిరిపురం, లబ్బీపేట, విజయవాడ-520010.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ పోతర్లంక సుధాకర్ గారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్. ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001, సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **ది. 14-11-2023** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ద్వారా అందులో పేర్కొన్న సమయంలోగా బకాయిలు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది. మీరు ఆ నోటీసులో నిర్దేశించిన గడువులోగా దాన్ని పాటించడంలో విఫలం అయినందున అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6/8తో కలిపి **ది. 14-05-2024**న సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఈ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, మీరు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందే బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్నట్లుగా మీరు మీ ఆస్తిని విముక్తి చేసుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తి

షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, కానూరు గ్రామం మరియు పంచాయతీ, ఆర్.ఎస్.నెం.18/4, పెద్ద విస్తీర్ణంలో 222.0 చ.గ.లలో అవిభక్త మరియు పేర్కొనబడని వాటా గల విస్తీర్ణం 40.0 చ.గ.ల ఇంటి స్థలం, విస్తీర్ణం 151.39 చ.గ.ల. ఫ్లెట్ ఆఫ్ సబ్ రిజిస్ట్రార్, పటమట. హద్దులు: **తూర్పు:** గొల్ల చంద్రశేఖర్ గారి ఆస్తి - 40.9 అడుగులు, **దక్షిణం:** కన్నా ఆంజనేయులు గారి ఆస్తి - 48.9 అడుగులు, **పడమర:** 24.0 చ.అ.ల వెడల్పు రోడ్డు - 40.9 అడుగులు, **ఉత్తరం:** ఇంటోజీ పుల్లయ్య గారి ఆస్తి - 48.9 అడుగులు.

షెడ్యూల్-బి: కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, కానూరు గ్రామం మరియు గ్రామపంచాయతీ, మురళీనగర్, వెంకట సాయి నిలయం, గ్రౌండ్ ఫ్లోర్‌లో 750 చ.అ.ల ప్లింత్ ఏరియా, 150 చ.అ.ల కామన్ ఏరియాలు, 100 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియాతో గల నివాస ఫ్లాట్ నెం. జి.ఎఫ్-1 కు హద్దులు: **తూర్పు:** శ్రీ గొల్ల చంద్రశేఖర్ గారి ఆస్తి, **దక్షిణం:** కన్నా ఆంజనేయులు గారి ఆస్తి, **పడమర:** పార్కింగ్ స్థలం, **ఉత్తరం:** కామన్ కారిడార్.

తేది: 20.11.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రోత్సాహం

పాడి ఉత్పత్తులపై అవగాహన కల్పిస్తున్న చిన్ననరసింహులు

ప్రజాశక్తి-ఉయ్యూరు

పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తూ పాడి రైతులను ప్రోత్సహిస్తుందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి చిన్ననరసింహులు అన్నారు. రైత న్నా నీకోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కలవపాములలో పర్యటించి పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వివరించి, పాడి రైతులు పాల ఉత్పత్తి పెంపుదల కోసం అవసరమైన పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుపోషణ ద్వారా రైతులకు మరింత ఆదాయం లభిస్తుందని, పశువుల ఆరోగ్యానికి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. వ్యవసాయంలో భాగమైన పాడి పరిశ్రమ మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం పలుచర్యలు చేపట్టిందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ కలపాల మల్లేశ్వరరావు, ఏ ఎంసీ డైరెక్టర్ పామర్తి శ్రీనివాసరావు, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పద్మావతి, వ్యవసాయ సహాయకుడు వంశీనాయక్ పాల్గొన్నారు.

నేడు ప్రజాదర్బార్

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ గ్రామపంచాయతీలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నగల కోసం ప్రయాణీకురాలిపై దాడి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: ఆటో డ్రైవర్ ప్రయాణికురాలి తల చితకబాది కాసులపేరు తెంచుకుపోయిన ఘటన మంగళవారం తెల్లవారుజామున మచిలీపట్నంలో చోటుచేసుకుంది. కాగిత కృష్ణవేణి అనే వద్ధరాలు కాలెఖాన్ పేట, శివగంగ గుడి వద్ద నివాసం ఉంటుంది. భర్త కాగిత వెంకటరత్నం ఫ్లాట్ ఫారం రిక్షా తొక్కుతూ జీవనం సాగిస్తూ ఉంటాడు. కృష్ణవేణి వల్లూరి రాజా సెంటర్ ఆరిసిహెచ్ హోటల్‌లో పనిచేస్తుంది. ప్రతిరోజు లాగానే తెల్లవారుజామున నాలుగు గంటలకు కాలెఖాన్ పేట వద్ద నుండి హోటల్‌కి వెళ్లడానికి ఆటో ఎక్కింది. వృద్ధురాలికి షార్ట్ కట్ లో వెళ్దాం అని చెప్పిన ఆటో డ్రైవర్ కాలే ఖాన్ పేట పాత బైపాస్ రోడ్డులోకి తీసుకువెళ్లి రాడ్డుతో దాడి చేసి కాసులపేరు తెంచుకుని పారిపోయాడు. కృష్ణవేణిని స్థానికులు మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఇసుకుదురుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

షష్టి మహోత్సవాలు

ప్రజాశక్తి-గుడివాడ: స్థానిక గౌరీశంకరపురంలో వేంచేసి ఉన్న శ్రీ గౌరీశంకరస్వామి దేవస్థానం ఉప ఆలయమైన శ్రీవల్లి దేవసేన సమేత అనంత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్టి వేడుకలు వైభవంగా జరిగాయి. షష్టి వేడుకల్లో భాగంగా జరుగుతున్న స్వామి వారి దివ్యశాంతి కళ్యాణ మహోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కందుల గోపాలరావు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్‌పై శిక్షణ

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ డివిజన్ స్థాయిలో సోషల్ ఆడిట్‌పై సిఆర్ఎంటిలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గుడివాడ ఎంఇఓ-2 బాలాజీ తెలిపారు. మంగళవారం స్థానిక ఏలూరురోడ్డులోని ఫాదర్ బియాంకి పాఠశాలలో సోషల్ ఆడిట్‌పై నాలుగు మండలాల ఎంఇఓలు గూడపాటి డేవిడ్‌రాజు, సురేష్, గోపాలరావు, బాలాజీల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు, పెదపారుపూడి, గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాలకు సంబంధించిన సిఆర్ఎంటిలు, ఆర్‌పిలు బాపూజీరావు, శ్యాంప్రసాద్, పాఠశాల హెచ్ఎం సిస్టర్ జి.జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం విమర్శించారు. అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్న డిగ్రీ విద్యార్థులకు ఇస్తానన్న ఫీజు రీఎంబర్స్మెంట్, జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు ఇస్తానన్న ఫీజు రీయింబర్స్మెంట్ అందజేయలేదన్నారు. మంగళవారం మచిలీపట్నం జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మచిలీపట్నం మండల మహాసభ నిర్వహించారు. జిల్లా కేంద్రం మచిలీపట్నంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలను, ప్రభుత్వ జూనియర్ కాలేజీలను ఏర్పాటు చేయాలని, కృష్ణ యూనివర్సిటీకి నిధులు కేటాయించి హాస్టల్ అందుబాటులోకి తీసుకురావాలని, ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ చదువుకుంటున్న పేద విద్యార్థులందరికీ ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని, తదనగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచి విడుదల చేయాలని మహాసభలో

తీర్మానించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మచిలీపట్నం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా బషీమ్, కార్యదర్శిగా బూర పూజిత, ఉపాధ్యక్షులుగా హ్యూజాఫ, శివసాయికృష్ణ, భువన్ మణికంఠ, సహాయ కార్యదర్శిలుగా హర్ష లక్ష్మీనరసింహస్వామి, చెర్రీతో పాటు ఎనిమిది మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

వైసిపి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ: వైద్య విద్యను ప్రైవేటీకరించడానికి వ్యతిరేకంగా మండల పరిధిలోని పులిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో మాజీ ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పళ్ల వ్యాపారులు, కూరగాయల దుకాణాలు, ఆటో స్టాండ్, బస్టాండ్ పరిసరాల్లో ప్రజలను వ్యక్తిగతంగా కలసి సంతకాలు తీసుకున్నారు. పేదలకు వైద్య విద్య అందుబాటులో ఉండాలన్న ముఖ్య ఉద్దేశంతో వైఎస్ఆర్ ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలను ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం పిపిపి విధానాన్ని ప్రవేశపెట్టాలని చూస్తుందని దీనివల్ల వైద్య విద్య పేదలకు అందనంత దూరం అయిపోతుందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, వైసిపి జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, నలుపుర్తి రమేష్, చింతలపూడి బాల భాస్కరరావు పాల్గొన్నారు.

పాఠశాలలో నిధుల గోల్‌మాల్ పై విచారణ

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి మత్స్యకారుల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నిధుల దుర్వినియోగంపై మచిలీపట్నం డివైఈవో శేఖర్ సింగ్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. నాడు నేడు నిధులు దుర్వినియోగంపై మచిలీపట్నం డివైఓ శేఖర్‌సింగ్, సమగ్ర శిక్ష అభియాన్ ఇంజనీర్ అధికారులు శ్రీనివాసరావు, రాజేష్ రూ.30 లక్షలకు సంబంధించి జరిగిన పనులు, చెక్కులపై విచారించారు. నాడు నేడులో భాగంగా పాఠశాలకు మంజూరైన 50.99 లక్షల నిధులలో ఎంత మేరకు పనులు జరిగాయి అన్నది పూర్తిస్థాయిలో విచారణ నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

మోపిదేవి ఆలయ అభివృద్ధికి ప్రణాళిక

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి దేవస్థానం మరింత అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మోపిదేవి శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో మంగళవారం షష్టి కళ్యాణ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. స్వామి వారి పుట్టలో పాలు పోసి, పట్టు వస్త్రాలను సమర్పించారు. షష్టి కల్యాణ మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో నిత్యం నిర్వహించే అర్జిత సేవలను మూడు రోజుల పాటు తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల నూతన కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవస్థానం ఎదుట నిర్మిస్తున్న వసతి గదులు, షాపింగ్ కాంప్లెక్స్ త్వరలో

పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

ప్రారంభించనున్నట్లు తెలిపారు. నూతనంగా కేశ ఖండనశాల, టాయిలెట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ అచ్యుత మధుసూధనరావు, దేవస్థానం అధికారులు కేశవ, కిషోర్, పయ్యావుల నాగరాజు, సీఐ కే.ఈశ్వరరావు, ఎస్ఐ పీ.గౌతమ్‌కుమార్ పాల్గొన్నారు.

కృష్ణా ఆగ్రోస్ రైస్‌మిల్లు మూసివేత

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఉయ్యూరు బైపాస్ రోడ్డు టీటీడీ కళ్యాణ మండపం వెనుక ఉన్న కృష్ణా ఆగ్రోస్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లును తహసీల్దార్ మంగళవారం మూసివేయించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లుకు వచ్చిన ధాన్యం వెంటనే దిగుమతి చేయకుండా రైతులను పిలిచి ధర విషయంలో ఇబ్బంది

గురిచేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్‌కు అందిన ఫిర్యాదు మేరకు తహసీల్దార్ మిల్లును తనిఖీ చేసి రైతుల నుండి ఇబ్బందులు తెలుసుకున్నారు. రైతుసేవా కేంద్రాల ద్వారా ధాన్యం తీసుకువచ్చిన వాహనాల నుండి రోజుల తరబడి దిగుమతి చేయకుండా తేమ ఎక్కువగా ఉందని, తప్పతాలు ఉందని, రంగు మారిందని ఏవేవో కుంటిసాకులతో ఇబ్బంది పెడుతూ ప్రభుత్వం కనీస మద్దతు ధర కంటే రెండు మూడు వందలు తక్కువకు తీసుకుంటూ నష్టపరుస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల వెతలు విన్న తహసీల్దార్ మిల్లును తనిఖీ చేసి తాత్కాలికంగా మూసివేయించారు. మిల్లును వెబ్సైట్లో కూడా బ్లాక్ చేయించామని తెలిపారు.

అవగాహనా ఒప్పందం

ప్రజాశక్తి-కంకిపాడు: పెనమలూరు మండలం గంగూరులోని ధనేకులు ఇంజనీరింగ్ కళాశాల పైస్కేర్ అండ్ క్యూఎస్ఎక్స్‌తో అవగాహనా ఒప్పందం చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కడియాల రవి తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా ఇండస్ట్రీ- అకాడమీ భాగస్వామ్యాలు, అధ్యాపక, విద్యార్థుల పరిశోధనలు,

ఆవిష్కరణలు, విద్యార్థులకు ఆటోమెటివ్ టెక్నాలజీస్, ఆటోనమస్ టెక్నాలజీస్ వంటి రంగాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కళాశాల డైరెక్టర్ రవిప్రసాద్ తెలిపారు.

సంపద తయారీ కేంద్రంతో ఆదాయం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: చెత్తతో గుడ్లవల్లేరు గ్రామ పంచాయితి పరిధిలో నిర్వహిస్తున్న సంపద కేంద్రం ద్వారా ఆదాయం లభిస్తోందని గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు తెలిపారు. మంగళవారం గ్రామంలో సేకరించిన చెత్తను సంపద కేంద్రానికి పారిశుధ్య కార్మికులు చేర్చారు. చెత్త సంపద కేంద్రంలో తయారయ్యే వానపాముల ఎరువు వలన రైతుల పంటలకు మేలు చేకూరుతుందని కార్యదర్శి నరసింహారావు చెప్పారు.

కంప్యూటరీకరణ సేవలను ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలలోని పిఏసిఎస్‌ల సభ్యులు కంప్యూటరీకరణ సేవలను ఉపయోగించుకోవాలని జిల్లా సహకార శాఖ అధికారి కె.చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. సమర్థవంతమైన పనితీరు కోసం మరియు కాలయాపన లేకుండా వాణిజ్య బ్యాంకులకు ధీటుగా రైతులకు, సంఘ పరిధిలోని సభలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందన్నారు. నాబార్డ్ రూపొందించిన ఈపిఏసిఎస్ మొబైల్ అప్లికేషన్ ద్వారా, ఈఆర్‌పి సాఫ్ట్‌వేర్ ఉపయోగించి పిఏసిఎస్‌ల సభ్యులు తమ ఖాతా వివరాలను రియల్-టైమ్ ఆధారంగా చూసుకోవచ్చన్నారు.

చెత్త సేకరణపై అవగాహన

ప్రజాశక్తి-ఉంగుటూరు: తడి పొడి చెత్త సేకరించడంపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో సత్యకుమార్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి విఓఎల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సత్య కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో రోజు జరిగే ఇంటింటికి తడి చెత్త, పొడి చెత్త సేకరణపై, ఇతర పారిశుధ్య పనులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు మానండి... జీవితం మార్చుకోండి

● ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి – విజయవాడ సిటీ : కుటుంబ భవిష్యత్తు, తమ ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ప్రజలంతా పొగాకు వినియోగానికి దూరంగా ఉండాలని ఎన్ఎస్ఎస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ కె.రమేష్ అన్నారు. కెబిఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో మంగళవారం పి.నైనవరం, అంబా పురం గ్రామాల్లో పొగాకు వ్యతిరేక అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పొగాకు వినియోగం వల్ల అనేక వ్యాధులతో పాటు కేన్సర్ వంటి తీవ్రమైన ప్రాణాంత వ్యాధులు కూడా సోకుతాయని తెలిపారు. గుట్కా, ఖైనీ వంటి పొగాకు ఉత్పత్తులను ప్రజలు బహిష్కరించి, ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. పి.నైనవరం సర్పంచ్ బి.సోమయ్య మాట్లాడుతూ కెబిఎన్ కళాశాల తమ గ్రామానికి చేస్తున్న సేవలను ప్రశంసించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, గ్రామస్తులతో కలిసి ఆయా గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో హిందూ హైస్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, జోసెఫ్, పంచాయితీ సెక్రటరీ కె.సతీష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.పవన్, తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాతో
జాగ్రత్తగా ఉండాలి : ఎస్ఐ

విజయవాడ : విజయవాడ సూర్యాపేటలోని ఎస్కెఆర్ఎంఆర్ నగరపాలక ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో "బాలలపై సోషల్ మీడియా ప్రభావం" అనే అంశంపై వ్యాసరచన పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి అనూష ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. సోషల్ మీడియాను అధికంగా ఉపయోగించడం వల్ల ఆందోళన, నిరాశ, తక్కువ ఆత్మగౌరవం ఏర్పడతాయన్నారు. ఒత్తిడి, మానసిక, ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఈ సందర్భంగా వ్యాస రచన పోటీల్లో విజేతలైన ప్రణీత, పి ఆశిత, అంకితకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నీతోడు మానసిక వికాసకేంద్రం జోనల్ కోఆర్డినేటర్ దేవమణి, ఉపాధ్యాయులు నరేష్, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయునికి సన్మానం

ప్రజాశక్తి – తిరువూరు : జాతీయ వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యాయామ ఉపాధ్యాయుడు పి.వెంకట కృష్ణారావును ఆంగ్ల భాష ఉపాధ్యాయ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.రాంప్రదీప్ మంగళవారం ఘనంగా సన్మానించారు. చింతలపాడు గ్రామంలోని మండల పరిషత్ పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదివి, తాజా డిఎస్సిలో ఫిజికల్ డైరెక్టర్‌గా ఎంపికై సత్యాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉద్యోగిగా పని చేస్తున్న వెంకటకృష్ణారావు పట్టుదల, కృషి అభినందనీయమని రాంప్రదీప్ అన్నారు.



తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: వయస్సు పైబడిందన్న కారణంతో తొలగించిన పారిశుధ్య కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర నాయకులు జూనెబోయిన శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. జగ్గయ్యపేట మున్సిపాలిటీలో అవుట్ సోర్సింగ్ విధానంలో సుమారు 123 మంది పారిశుధ్య కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. తొర్రగుంటపాలెం మున్సిపాలిటీలో కలడవడంతో కొత్తగా 21 మందిని విధుల్లోకి తీసుకున్నారన్నారు. 60 సంవత్సరాల వయస్సు పైబడిదన్న కారణంతో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా 7 కార్మికులను విధుల నుండి తొలగించడం అన్యాయమన్నారు. తొలగించిన వారిని విధులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇవిఎం, వివిప్యాడ్ గోదాముకు పటిష్ట భద్రత

● కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి – విజయవాడ సిటీ : ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషీన్లు (ఇవిఎం), వివిప్యాట్ల గోదాముకు పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా సాధారణ నెలవారీ తనిఖీల్లో భాగంగా విజయవాడ గ్రామీణం, గొల్లపూడిలోని ఇవిఎం, వివిప్యాట్ల గోదామును మంగళవారం ఆయన పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరుతోపాటు అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసిఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇవిఎం, వివిప్యాడ్లను భద్రపరుస్తున్న గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనూ ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదాము వద్ద పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని సూచించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ ఎం.లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

నేడు సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పూజలు

ప్రజాశక్తి –విజయవాడ సిటీ : సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠిని పురస్కరించుకొని బుధవారం స్వామి వారికి విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు డాక్టర్ విన్నకోట శ్రీనివాసరావు శర్మ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొత్తపేట ఆంజనేయ వాగు సెంటర్లోని శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో కొలువై ఉన్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తెల్లవారుజామున స్వామి వారికి పంచామృత అభిషేకాలు, 14 రకాల పండ్ల రసాలతో అభిషేకాలు, విశేష అలంకరణ, అర్చనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో వై.సీతారామయ్య పేర్కొన్నారు.

'డ్రగ్స్ - ఆరోగ్యం'పై
వ్యాస రచన పోటీలు

విజయవాడ : విజయవాడ రామవరప్పాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యాన విద్యార్థులకు "డ్రగ్స్ – ఆరోగ్యంపై ప్రభావం" అనే అంశంపై మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ ఐఇ కోఆర్డినేటర్ పి.వనజ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ మత్తులో జీవితాలు పాడుచేసుకోవద్దని తెలిపారు. డ్రగ్స్ నేరుగా మెదడు, కేంద్ర నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. వాటిని వాడే కొద్దీ శరీరంలోని ఇతర వ్యవస్థలపైనా దుష్ప్రభావాలు చూపుతాయని వివరించారు. శరీరంలో ప్రధాన అవయవాలైన గుండె, మెదడు, లివర్, ఊపిరితిత్తుల పని తీరు మందగించే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యాస రచన పోటీల్లో విజేతలైన సిరి, అనూష, ధవలికు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ జె.జ్యోతి చంద్రిక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎవి.తాయారు, తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులు సాంకేతిక సృష్టికర్తలు కావాలి

ప్రజాశక్తి – విజయవాడ సిటీ : అధునాతన సాంకేతికయుగంలో టెక్నాలజీని ఉపయోగించుకోవటంతోపాటు టెక్నాలజీ సృష్టికర్తలుగా విద్యార్థులు ఎదగాలని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వరంగల్) కంప్యూటర్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ కె.వి.కాదంబరి అన్నారు. కెబిఎన్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యాన మంగళవారం 'అండర్ స్టాండింగ్ ఏఐ, వాట్ ఎఐ ఫ్రీ స్టూడెంట్ షుడ్ నో' అనే అంశంపై సదస్సు జరిగింది. ప్రధానవక్తగా పాల్గొన్న కాదంబరి మాట్లాడుతూ ఉద్యోగావకాశాలు వేగంగా మారిపోతున్న నేపథ్యంలో, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై విద్యార్థులు సాధికారత కలిగి ఉండటం అత్యంత అవసరమన్నారు. గణితం, తార్కిక ఆలోచన, ప్రోగ్రామింగ్, సమస్య పరిష్కార నైపుణ్యం వంటి అంశాలు ఏఐ రంగంలో విజయం సాధించడానికి కీలకమన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతికంగా సరికొత్త కోణాల్ని ఆవిష్కరించేలా తన క్రియాశీలత పెంచుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేష్, కంప్యూటర్ విభాగాధిపతి పి.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్
ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి – విజయవాడ అర్బన్ : అతిపెద్ద బంగారు, వజ్రాభరణాల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటిగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ బ్రైడ్స్ ఆఫ్ ఇండియా పేరుతో వినూత్న ప్రచారం ప్రారంభించినట్లు మార్కెటింగ్ హెడ్ ఎస్.కె.ఖాసిం తెలిపారు. నగరంలోని మలబార్ షోరూం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ప్రతి వధువు సంప్రదాయాన్ని గౌరవిస్తూ, స్వచ్ఛత, నిష్ణ, నైపుణ్యం కలబోసి, ఎంతో శ్రద్ధగా ఎంపిక చేసిన, ప్రత్యేక డిజైన్లతో రూపొందించిన వివాహాభరణాలను అందిస్తుందని తెలిపారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ దేశంలోని అన్ని ప్రాంతల వధువుల ప్రత్యేక సంప్రదాయాలను గౌరవించేలా, అత్యంత నైపుణ్యంతో, సాటిలేని ఆభరణాలను తీర్చిదిద్దడంలో, అపూర్వమైన వారసత్వాన్ని సృష్టించిందన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఒక ప్రధాన మైలురాయిని నమోదు చేస్తూ అత్యంత ప్రతిష్టాత్మకమైన 'బ్రైడ్స్ ఆఫ్ ఇండియా' 15వ ఎడిషన్ ప్రచారాన్ని ఆవిష్కరించిందని తెలిపారు.

సంతకాల సేకరణ

ప్రజాశక్తి – విజయవాడ సిటీ : మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ మైనారిటీ ఐక్యవేదిక విజయవాడ అధ్యక్షులు షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పంచాయత్ సెంటర్ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి గుంటూరు పార్లమెంట్ అబ్జర్వర్ పోతిన వెంకట మహేష్, నాయకులు పాల్గొన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే పిపిపి విధానం రద్దు చేయాలని, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● పిఎసిఎస్ అధ్యక్షులు

ప్రజాశక్తి-మైలవరం : రైతుల అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని చంద్రగూడెం పిఎసిఎస్ అధ్యక్షులు మోర్ల వెంకట రోసాలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్థానిక శాసనసభ్యులు వనంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని చంద్రగూడెం రైతు సేవా కేంద్రం వద్ద రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని తెలిపారు. అనుకున్న సమయానికి రైతు భరోసాతో రైతులను ఆదుకున్న ఘనత కూటమి ప్రభుత్వాన్నిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య, కోటగిరి అప్పారావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శాంతి కుమారి, టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రక్షణ కల్పించాలని ఆర్‌టిసి డ్రైవర్ల నిరసన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఆర్‌టీసీ డ్రైవర్లపై దాడులకు నిరసనగా మంగళవారం జగ్గయ్యపేట ఆర్‌టిసి బస్ డిపో ఎదుట బస్సులు నిలిపివేసి కార్మికుల ఆందోళన చేపట్టారు. తమకు రక్షణ కల్పించాలని ఆర్‌టిసీ డ్రైవర్లు, కండక్టర్లు నినాదాలు చేశారు. దాడులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోమవారం ఒక్కరోజే డ్రైవర్లపై రెండుసార్లు దాడులు జరిగినట్లు తెలిపారు. ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, జగ్గయ్యపేట ఎస్ఐ రాజు డిపో వద్దకు చేరుకొని దాడులకు పాల్పడిన వారిని అదుపులోకి తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు ఆందోళన విరమించారు.

బంగారం వ్యాపారి శ్రీరాం సుబ్బారావుకు సత్కారం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: గత 75 సంవత్సరాలుగా బంగారపు ఆభరణాల వ్యాపారంలో విశేషంగా సేవలందిస్తున్న పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు.. ఎపి జెమ్ అండ్ జ్యువెలరీ ఫెయిర్, ఎపి బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ నుండి "ఉత్తమ అవార్డు"ను అందుకున్నారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట రైతు బజార్‌లో మంగళవారం శ్రీరాం సుబ్బారావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), యువనేత శ్రీరామ్ ధనుంజయ (చినబాబు), పట్టణ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కాకులపాటి కృష్ణమోహన్, రైతు బజార్ ఈఓ కెవి వెంకటరమణ, రైతు బజార్ ఇన్చార్జి మైనేని రాధాకృష్ణ, కేళి నాగేశ్వరరావు, ఈమని చిట్టి, ఈగ వెంకటేష్, తాళ్లూరి సోమయ్య, గవిని శ్రీను, లక్ష్మణ్, రాయపూడి శ్రీకాంత్, పుల్లయ్య దుర్గ భవాని, ఏసుపోగు త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై వదంతులు నమ్మొద్దు : మండలి

ప్రజాశక్తి-మోపిదేవి: బీపీటీ ధాన్యం కొనట్లేదనే వదంతులు నమ్మవద్దని, నియోజకవర్గంలో ఇప్పటికి 513 మెట్రిక్ టన్నుల బీపీటీ ధాన్యం కొనుగోలు చేశామని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం రావివారిపాలెం, వెంకటాపురం, పెద్దకళ్లేపల్లి గ్రామాల్లో రైతులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కలిశారు. రావివారిపాలెంలో రైస్ మిల్లును సందర్శించి అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు గురించి వారితో మాట్లాడారు. వెంకటాపురంలో రైతు సేవా కేంద్రం వద్ద సిబ్బంది, రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పరిశీలించారు. రైతన్నా మీకోసం కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం పెద్దకళ్లేపల్లి దేవస్థానం వద్ద ధాన్యం ఆరబెట్టుకుంటున్న రైతులతో

రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

మాట్లాడి బీపీటీ బియ్యం కొనుగోలు అంశంలో వారి అపోహలు తొలగించి సందేహాలు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 1,04,064 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా ఇప్పటికి 1,037 మంది రైతుల నుంచి రూ.16.89 కోట్లు విలువైన 7,468 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.16.81 కోట్లు జమ చేసినట్లు వివరించారు. ఇందులో బీపీటీ ధాన్యం రూ.కోటి 23 లక్షలు విలువ కలిగిన 513 మెట్రిక్ టన్నుల ధాన్యం నియోజకవర్గంలో కొనుగోలు చేసినట్లు వివరించారు. బీపీటీ ధాన్యం గురించి ఎలాంటి వదంతులు రైతులు నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.హరనాథ్, ఏవో హెప్సిబారాణి, పీఏసీఎస్ చైర్మన్లు పరుచూరి శ్రీనివాసరావు, అరజా రాధిక, సర్పంచ్ తుమ్మా సోములమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-బంటుమిల్లి: ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో బంటుమిల్లి మండలంలోని పలు రైతుసేవా కేంద్రాలను మంగళవారం సందర్శించారు. తుఫాన్ ప్రభావానికి దెబ్బతిన్న, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, తేమ శాతాన్ని 17 నుండి 22 వరకు అనుమతించి, ప్రభుత్వం నిర్ణయించిన ధరకే కొనుగోలు చేయాలని, టార్పాలిన్లు ఉచితంగా ఇవ్వాలని, మిల్లర్ల వద్ద నుండి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి గొరిశెట్టి నాగేశ్వరరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు మలిశెట్టి శివరాం ప్రసాద్, లంకదాసుల అజయ్ ఘోష్, వెంట్రపాటి శ్యామసుందర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: జగన్నాధపురంలో కొలువైన జగన్నాథ స్వామి దేవాలయానికి నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం గురువారం నిర్వహించనున్నారు. చైర్ పర్సన్‌గా గంపల దుర్గాభవాని, సభ్యులుగా డి సత్యవాణి, అడపాల సత్యకుమారి, కూతాడి జయలక్ష్మి, బట్రాజు వెంకట మహాలక్ష్మి, ముత్యాలపల్లి సత్యనారాయణ, కాజా ఫణీంద్ర, బత్తిన

అగస్తేశ్వరరావు, తంగిరాల మిధున్ వ్యాస్, బందావన సుధీర్‌బాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం జగన్నాథ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి దేవస్థాన సన్నిధిలో ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పినిశెట్టి ఛాయాదేవి, గడ్డం రాజు, గంపల కృష్ణ, పినిశెట్టి వేణు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-బంటుమిల్లి: స్థానిక కొమ్మారెడ్డి పాఠశాలలో ఈగల్ టీం ఆధ్వర్యంలో మారకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. విద్యార్థులకు మాదక దవ్యాల గురించి వాటి వల్ల జరిగే నష్టాల గురించి తెలియజేశారు. చిన్ననాటి నుండి మాదక ద్రవ్యాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోకుండా సుకోవాల్సిన

జాగ్రత్తలు విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, ఈగల్ టీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి-మొవ్వ: పరిశుభ్రమైన, పచ్చని గ్రామాలుగా తీర్చిదిద్దటానికి గ్రామాలలోని డ్వాక్రా మహిళలు తమ వంతు సహకారం అందించి భాగస్వాములు కావాలని ఎంపీడీవో దయాల సుహాసిని పిలుపునిచ్చారు. మొవ్వ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వెలుగు వివోలకు, డ్వాక్రా సంఘాల నుంచి ప్రతి గ్రామంలో ఎంపిక చేసిన ఇద్దరేసి సభ్యులకు, క్లీన్ అండ్ గ్రీన్ పై ఒక రోజు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షించడం పచ్చదనం పెంపొందించడానికి గ్రామాల్లోని డ్వాక్రా మహిళా సభ్యులకి అవగాహన కల్పించి వారి సహకారం పొందాలని ఆమె వివరించారు. ఎంపీపీ కొండేటి ఇందిర అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని 21 గ్రామాల నుంచి ఎంపిక చేసిన వారు పాల్గొన్నారు.

కాలువలకు మరమ్మతులు

ప్రజాశక్తి-అవనిగడ్డ: అశ్వరావు పాలెం నీటి సంఘాల అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు రైతుల సంక్షేమం కోసం మురుగు కాలువల మరమ్మత్తులు చేపట్టారు. గతంలో ఒకటో నెంబరు పంట కాలువ మొదల నుండి చివరి వరకు ఈ ఖరీఫ్ సీజన్లో ఏ విధమైన నీటిపారుదలకు అవరోధాలు కలగకుండా ఇప్పటివరకు రెండు దపాలుగా మరమ్మత్తులు నిర్వహించారు. కాగా పంటలు చేతికొచ్చిన తరుణంలో వాతావరణ శాఖ అధికారులు తుఫాను హెచ్చరికలతో అప్రమత్తమైన శ్రీనివాసరావు మంగళవారం మరోసారి మరమ్మత్తులకు శ్రీకారం చుట్టారు. పంటకాలతో పాటు, మురుగు కాలవల్లో ఇటీవల మోం తా తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు కాలువలు కూడుకు పోవడంతో నీటిపారుదలకు ఇబ్బంది లేకుండా చేసేందుకు పనులు నిర్వహిస్తున్నారు.

రాష్ట్రస్థాయిలో వర్ధిని ప్రతిభ

ప్రజాశక్తి-బంటుమిల్లి: ఈ నెల 6వ తేదీన 'మన సంస్కృతి' ఆర్గనైజేషన్ నిర్వహించిన

రాష్ట్రస్థాయి తెలుగు ప్రతిభా పరీక్షలో కొమ్మారెడ్డి విద్యార్థిని కె. వర్ధిని (9వ తరగతి) తృతీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థినిని స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య, కొమ్మారెడ్డి హరణి తదితరులు అభినందించారు.

డ్రైనేజీ పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: డ్రైనేజీలలో ఎటువంటి చెత్తా చెదారాలు వేయకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రజల దేనని,ప్రజల సహకారంతోనే మచిలీపట్నం నగరం పచ్చదనం, పరిశుభ్రత సాధ్యపడుతుందని మున్సిపల్ కమిషనర్ బాపిరాజు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సబ్ జైల్ వెంబడి డ్రైనేజీ పూడిక తీసే పనులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచిలీపట్నం నగరం పచ్చదనం, పరిశుభ్రతతో ఉండాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. ప్రజలు, చిరు వ్యాపారులు డ్రైనేజీలలో ఎటువంటి చెత్త వెయ్యకుండా శానిటేషన్ సిబ్బంది వచ్చినప్పుడు వారికి ఆ చెత్తను అందించాలని

కోరారు.ముఖ్యంగా రోడ్డు ప్రక్కన వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులు కోసివేసిన అరటిపండ్ల గెలలు, కుళ్లిపోయిన పళ్ళు, ప్లాస్టిక్ ట్రేలు వంటివి డ్రైనేజీలలో వెయ్యకుండా ఒక ప్రక్కన పెట్టుకుని శానిటేషన్ సిబ్బందికి ఆ చెత్తను అందజేయాలని తెలిపారు. డ్రైనేజీలలో నీరు పారుదల లేకపోతే దోమలు నిల్వ ఉండి అనారోగ్యాలతో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందని, అందుకని ప్రతి ఒక్కరూ బాధ్యతగా డ్రైనేజీలలో ఎటువంటి చెత్తాచెదారాలు వేయవద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పి.వి.ఫణికుమార్ పాల్గొన్నారు.

సిఐటియు మహాసభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి: సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని అఖిలభారత ట్రాన్స్‌పోర్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రాపు పోలినాయుడు ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు. చల్లపల్లి బస్సు స్టేషన్ సమీపంలో సిఐటియు మండల కన్వీనర్ మహమ్మద్ కరీముల్లాతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిత్యం పోరాటాలు చేస్తోందని తెలిపారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికులు అనేక త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని విమర్శించారు. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులన్నింటిని అమ్మేసేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ పాల శివకుమార్, గంజాల ఓంకార్, పైలా నాగరాజు, కొండూరి నాంచారయ్య, బత్తుల బ్రహ్మం, బళ్లారి కన్నా, జంపాన శీను, కొక్కిలిగడ్డ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-నాగాయలంక: ఈ నెల 22 నుండి 24వ తేదీ వరకు కడప జిల్లాలోని పులివెందులలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో నాగాయలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థిని సబ్బినేని ఉన్మిత అద్భుత ప్రదర్శన కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలపర్తి సత్యనారాయణ, ఎస్ఎంసి చైర్మన్ వక్కపట్ల లీలామారుతి, ఫిజికల్ డైరెక్టర్స్ జి.లక్ష్మీప్రసాద్, కె.శివాజీ అభినందించారు.

పంచసూత్రాలపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కంకిపాడు: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే పంచసూత్రాలపై రైతులకు అవగాహనా కార్యక్రమం గంగురులో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ పంచ సూత్రాలైన నీటి భద్రత, డిమాండు ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ



మచిలీపట్నం రూరల్‌లో...

కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తెలిపారు. వ్యవసాయంలో రైతులు ఎదురుకుంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం రైతన్నలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. **మచిలీపట్నం రూరల్:** రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ తెలిపారు. మచిలీపట్నం మండలం కానూరు గ్రామంలో రైతన్న మీకోసం వారోత్సవాల సందర్భంగా మంగళవారం ఇంటింటికి తిరుగుతూ రైతులతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శ్రీహరి వీఆర్వో సుబ్బయ్య దాసు, దివి మహేష్, గోపు వెంకటరమణ సిద్ధి రెడ్డి పాండురంగారావు, బోట్ల రాజేష్, మాడబోయిన వెంకటాచలం పాల్గొన్నారు. **అవనిగడ్డ:** కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు

కంకిపాడులో...

అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చేపట్టిన రైతన్న-మీకోసం కార్యక్రమాన్ని మంగళవారం మండల పరిధిలోని అశ్వరావుపాలెం గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను రైతులకు వివరించారు. అనంతరం ప్రచార కరపత్రాలను అన్నదాతలకు అందించారు. ఈ కార్యక్రమంలో దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ ఏవో శుభహారిక, అశ్వరావు పాలెం నీటి సంఘాల అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు, గ్రామ మాజీ సర్పంచ్ కొండవీటి మధు పాల్గొన్నారు.

విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: నందిగామ ఉప విద్యాశాఖ అధికారి ఎ.శ్యామసుందర్‌రావు మండలంలోని గౌరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థుల ఎస్ఎ-1 మార్కుల వివరాలు తెలుసుకొని సి గ్రేడ్, డి గ్రేడ్ విద్యార్థులకు పదో తరగతి ఉత్తీర్ణతపై సూచనలు చేశారు. వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని ప్రత్యేక శ్రద్ధ చూపి వారు కూడా పదవ తరగతి ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లు, చెడు స్నేహితులకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం మిడ్ డే మీల్స్ స్టాకు రిజిస్టర్‌ను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.సూర్యకుమారి, ఉపాధ్యాయులు మహేశ్వర వెంకటేశ్వరరావు, శంకర్, రాజేష్, శారద, శ్రావణి, పుష్ప, కవిత, వెన్నెల, గౌస్య తదితరులు పాల్గొన్నారు.

రహదారులు అభివృద్ధి చేయాలని వినతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట/పెనుగంచిప్రోలు : జగ్గయ్యపేట నియోజక వర్గంలో గత ఏడాది కురిసిన భారీ వర్షాలు, వరదల ప్రభావంతో దెబ్బతిన్న రహదారులు, వంతెన నల పునర్ని ర్మాణం-

అభివృద్ధి కోసం మొత్తం రూ.170.51 కోట్ల విలువైన ప్రతిపాదనలను రాష్ట్ర ఆర్‌అండ్‌బి మంత్రి బిసి జనార్దన్ రెడ్డిని సెక్రటేరియట్‌లో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యలతో కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఎమ్మెల్యే ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండి శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయం (పెనుగంచిప్రోలు), ముక్త్యాల శ్రీ భవాని ముక్తేశ్వరస్వామి దేవాలయం వంటి ప్రముఖ దేవాలయాలకు వేలాదిగా భక్తులు వచ్చే మార్గాలు కావడంతో, ఈ రహదారులపై ట్రాఫిక్ ఎప్పుడూ అధికంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వరదల కారణంగా రోడ్లు దెబ్బతిని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వెల్లడించారు. ఈ రహదారులు భక్తులు, ప్రయాణికులు, వ్యవసాయ-వాణిజ్య రవాణాకు ఎంతో కీలకం కావడంతో, పనులు అత్యవసరమని మంత్రి జనార్దన్ రెడ్డిని అభ్యర్థించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి, ప్రతిపాదనలు ప్రభుత్వం వద్దకు పంపిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

చేతుల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : పాఠశాల దశలోనే పిల్లల్లో ఆరోగ్యంపై సరైన అవగాహన పెంపొందిం చటం అత్యంత అవసరమని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తెలిపారు. పెను గంచిప్రోలు మండ లంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో "చేతుల పరిశుభ్రత - ఆరోగ్య విద్య"పై

అవగాహన పెంపొం దించేందుకు పాఠశాలలకు పంపిణీ చేయనున్న గోడ పత్రిక, సోప్‌కిట్స్, ఉపాధ్యాయుల కరదీపికలను జగ్గయ్యపేటలోని తన నివాసంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతులు పరిశుభ్రత వంటి సాధారణ అలవాట్లు పిల్లలను అనేక వ్యాధుల నుండి దూరంగా ఉంచుతాయన్నారు. ఈ దిశగా డెటాల్ బనేగా స్వస్థ్ ఇండియా చేపడుతున్న కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. ఎంఇఒ రవీందర్ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేతుల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండలం జుజ్జూరు మండల కేంద్రంలో బిసిలకు కళ్యాణ మండపం, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామానికి చెందిన నాగార్జునసాగర్ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ కాపా రాంబాబు, గ్రామ పెద్దలు వెంకట్రావు, తురక నాగరాజు, కొమిరి వీర నాగయ్య, గుంజి నాగ శివయ్య విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్‌ను కలిసి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ గ్రామస్తుల కోరిక మేరకు ఎంపి గ్రాంట్ నుండి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి ప్రణాళిక రూపొందించుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు

అక్రమాలకు అడ్డాగా హౌసింగ్ కార్యాలయం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ హౌసింగ్ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారింది. పేదవాడి సొంతింటి కలను హౌసింగ్ అధికారులు చిదిమేస్తున్నారు. హౌసింగ్ అధికారులకు ముడుపులు అందనిదే బిల్లు చేయటం లేదని లబ్ధిదారుల నుండి ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి హౌసింగ్ బిల్లుకు లబ్ధిదారుల నుండి ఐదు వేల నుండి పది వేల రూపాయిల వరకు ముడుపులు తీసుకుంటున్నట్లు సమాచారం. నందిగామ హౌసింగ్ డిఇ అందుబాటులో లేకపోవడంతో ఎఇలు ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడుతున్నారు. గత ప్రభుత్వంలో ఇల్లు కట్టుకున్న లబ్ధిదారులకు బిల్లు చేయటానికి ఎఇలు చుక్కలు చూపిస్తున్నారు. కంచికచర్ల రెగ్యులర్ ఎఇ పేరుకు మాత్రమే. ఆ ఎఇ నందిగామ రూరల్‌గా ఇన్‌చార్జ్ తీసుకుని స్థానికంగా తిష్టవేసి పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారని బహిరంగంగా చర్చలు జరుగుతున్నాయి. జగనన్న కాలనీ చెందిన లబ్ధిదారుల నుండి పెద్ద ఎత్తున కమిషన్లు తీసుకుని అధికార పార్టీ చెప్పిన వారికే బిల్లు చేస్తూ వారి వద్ద నుండి మామూళ్లు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం నుండి లక్షలాది రూపాయలు తీసుకుంటున్నా జీతానికి సమాంతరంగా ముడుపులు తీసుకుంటున్నట్లు సమాచారం. నందిగామ అర్బన్ ఎఇ కూడా రూరల్ ఎఇకి ఏ మాత్రం తీసిపోడు. నందిగామ టౌన్‌లో పెద్ద ఎత్తున ముడుపులు తీసుకుంటున్నారు. బిల్లు చేయటానికి వేల లోనే ముడుపులు తీసుకుంటున్నట్లు లబ్ధిదారులు

ఖాళీగా ఉన్న హౌసింగ్ డిఇ కుర్చీ

వాపోతున్నారు. చందర్లపాడు ఎఇ రిటైర్ అయిన తర్వాత చందర్లపాడు ఎఇ బాధ్యత తీసుకోకుండా ఇన్‌చార్జ్‌గా ఉంటూ ఆ మండలంలో హౌసింగ్ లబ్ధిదారుల నుండి బిల్లు చేయటానికి డబ్బులు తీసుకుంటున్నట్లు పలువురు లబ్ధిదారుల నుండి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వీరులపాడు హౌసింగ్ ఎఇ హౌసింగ్ కార్యాలయంకు వెళ్లకుండా కొణకంచిలోనే పాగా వేసినట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చందర్లపాడు హౌసింగ్ కార్యాలయం ఏప్పుడూ మూత వేసే ఉంటుంది. వర్క్ ఇన్ స్పెక్టర్‌లు హౌసింగ్ అప్లికేషన్‌కి 200 నుండి 400 వరకు లబ్ధిదారుల నుండి ముడుపులు తీసుకుంటున్నారని పలువురు అర్జీ దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నందిగామ డిఇ ఎక్కడ ?

నందిగామ హౌసింగ్ డిఇ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదు. లక్షల్లో ప్రభుత్వం నుండి జీతాలు తీసుకుంటున్నారు. కారులో తిరక్కుండానే కారు అలవెన్సు నెలకు రూ.35 వేల చొప్పున డ్రా చేసుకుంటున్నారు. బూదవాడ నుండి బస్సులో ఎప్పుడో ఒక గంట ఆఫీసుకు వస్తున్నారని సమాచారం. ఆఫీసు పనుల కంటే ప్రైవేటు పనులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. డిఇ పర్యవేక్షణ లేకపోవడంతో ఎఇలు ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడుతున్నారని బహిరంగంగా ప్రజలు చర్చించుకుంటున్నారు.

నూతనంగా 347 ఇళ్లు మంజూరు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నందిగామ నియోజకవర్గంకు నూతనంగా 347 ఇళ్లు మంజూరయ్యాయి. నందిగామ టౌన్ 108, రూరల్ 18, కంచికచర్ల నుండి 114, వీరులపాడు 87, చందర్లపాడు 20 చొప్పున కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేస్తూ ఇళ్లు మంజూరైయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం వాటా త్వరలో లబ్ధిదారుల ఖాతాకు జమ కానున్నాయి. ఇక రానున్న రోజులలో హౌసింగ్ అధికారులకు మరింత కాసుల వర్షం కురుస్తుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి స్థానిక హౌసింగ్ అధికారుల అవినీతి అక్రమాలకు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గం ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

సమిష్టి కృషితోనే సమగ్రాభివృద్ధి సాధ్యం

- **కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : సమిష్టి కృషితోనే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, జిల్లా అభివృద్ధిలో ఉద్యోగులు అందిస్తున్న సహకారం మరువలేనిదని, ప్రజలకు పారదర్శకమైన సేవలందించి ప్రభుత్వ లక్ష్యాలను సాధించడంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి.సత్యనారాయణ రెడ్డి, సహాధ్యక్షులు వేమూరి ప్రసాద్, కార్యదర్శి డి.రమేష్, నగర అధ్యక్షులు సివిఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా, నగర కార్యవర్గ సభ్యులు మంగళవారం కలెక్టర్ విడిది కార్యాలయంలో లక్ష్మీశాను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతం కావడంలో ఉద్యోగులు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతో సుస్థిరాభివృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తుందన్నారు. జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక, పర్యాటక, సేవారంగాల్లో వార్షికవృద్ధి లక్ష్య సాధనకు సమిష్టి కృషి

అవసరమన్నారు. ఉద్యోగులకు ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వాటిని త్వరితగిన పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుంటానని భరోసా కల్పించారు. ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డిఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తూ ప్రజల కలెక్టర్‌గా పేరు తెచ్చుకోవడం ఉద్యోగులకు గర్వకారణమని అన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వి.ప్రసాద్, పి.రమేష్, బి.సతీష్ కుమార్, ఎం.రాజుబాబు, డి.విశ్వనాథ్, బీవీ రమణ, రామకృష్ణ, మహిళా ప్రతినిధి కె.శివలీల, తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో ముగ్గురికి జైలు

ప్రజాశక్తి-చందర్లపాడు: హత్య కేసులో ముగ్గురు నిందితులకు ఐదు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ నందిగామ జిల్లా జడ్జి శ్రీనివాసరావు మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాల ప్రకారం.. మండల కేంద్రమైన చందర్లపాడు గ్రామంలో 2018 సెప్టెంబర్ 7న గ్రామానికి చెందిన కన్నెగంటి రమేష్ చందర్లపాడు సెంటర్ నుండి ఇంటికి వస్తుండగా అదే గ్రామానికి చెందిన కుక్కమళ్ల భాస్కరరావు, మేడి రవి, గర్నెపూడి అశోక్ పాత కక్షల నేపథ్యంలో దాడి చేశారు. పగిలిన సీసాతో రమేష్‌ను పొడవడంతోపాటు కర్రలతో విచక్షణ రహితంగా కొట్టడంతో రమేష్ మృతి చెందారు. చందర్లపాడు ఎస్ఐ సుబ్రహ్మణ్యం నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. విచారణ అనంతరం నిందితులపై నేరం రుజువు కావడంతో ఐదు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ.5 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. శిక్ష పడిన నిందితులను పోలీసులు నెల్లూరు కేంద్ర కారాగారానికి తరలించినారు.

పారిశుధ్యం నిర్వహణపై శిక్షణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కె.పద్మావతి అధ్యక్ష తన మండ

లంలోనిలోని డ్వాక్రా గ్రూప్ సభ్యులకు, విఒఎలకు థీమ్ - 5 (క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్) గురించి ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ డి.అలివేలుమంగ, ఆర్.చంద్రశేఖర్ గ్రామంలోని క్లీన్ అండ్ గ్రీన్ గురించి, దానిలో డ్వాక్రా గ్రూపు సభ్యుల పాత్ర గురించి వివరించారు. ఈ శిక్షణలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆర్.రజిని, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ డి.కిషోర్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఆర్.రాణి, టైపిస్ట్ జి.లక్ష్మితిరుపతమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం సందర్శన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట తహశీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మంగళవారం స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రెవెన్యూ అంశాలపై అధికారులు, సిబ్బందితో చర్చించి ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించే విధానంపై సూచనలు ఇచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా సమీక్షించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టా వెంకట నరసింహారావు, యానాల గోపీచంద్, కానూరి కిషోర్, డోగుపర్తి విష్ణు, గుమ్మ వెంకటేష్ మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

ప్రజాశక్తి-వీరులపాడు : గ్రామాలు పరిశుభ్రతకు స్వయం సహాయక సంఘ సభ్యులు కృషి చేయాలి మండల అభివృద్ధి అధికారి రూపవతి తెలిపారు. వీరులపాడు మండలం జుజ్జూరు మండల కేంద్రంలో తడి చెత్త, పొడి చెత్త, సంపద కేంద్రాల ద్వారా గ్రామాల అభివృద్ధిపై మండలంలోని స్వయం సహాయక సంఘాలు సభ్యులకు మంగళవారం అవగాహన కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూపవతి మాట్లాడుతూ.. గ్రామాలు పరిశుభ్రతగా ఉండటం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, దోమల బెడద తగ్గుతుందని తెలిపారు. తడి, పొడి చెత్తను సంపద కేంద్రాలు తరలించాలని, సంపద కేంద్రాల్లో తయారవుతున్న సేంద్రియ ఎరువులను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు కృష్ణవేణి, ఏటీఎం భూపతి, సిసి కృష్ణకుమారి, పంచాయతీ కార్యదర్శి మీర్జావలి, దొడ్డదేవరపాడు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

క్లీన్ అండ్ గ్రీన్‌పై అవగాహన

ప్రజాశక్తి-గంపలగూడెం: స్థానిక మండల పరిషత్ సమావేశపు మందిరంలో 'థీమ్ ఫైవ్ క్లీన్ అండ్ గ్రీన్'పై అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ.సరస్వతి మాట్లాడుతూ.. గ్రామాల్లో తడి, పొడి చెత్త వేరు, చేసి వర్మి కంపోస్ట్ తయారీ కేంద్రాలకు తరలించే ప్రక్రియకు సహాయపడాలని గ్రామ సమైక్య సంఘ ప్రతినిధులకు వివరించారు. వర్మి కంపోస్ట్ తయారీ విధానం పర్యావరణ పరిరక్షణ కోసం పాటించాల్సిన మెలకువలను వివరించారు. కార్యక్రమంలో ఏపీఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య సస్పెన్షన్ ఎత్తివేయాలి : ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి-విజయవాడ

ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సుందరయ్య అక్రమ సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్‌కె జిలాని భాష, రాష్ట్ర ప్రచార కార్యదర్శి టి పి ఆర్ దొర డిమాండ్ చేశారు. ఏలూరు ఆర్టీసీలో జరిగిన అక్రమసస్పెన్షన్ లను రద్దు చేయాలని ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా విజయవాడ పిఎన్ బస్టాండ్ ఎదుట మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిలాని భాష మాట్లాడుతూ తన డ్యూటీకి ఎలాంటి సంబంధం లేని డిపిటిఓ ఆఫీసులో పనిచేసే సిహెచ్ సుందరయ్యను సస్పెండ్ చేయడం దారుణమన్నారు. ఏలూరు డిపో అవుట్లెట్ డీజిల్ బంకులో జరిగిన అవకతవకలకు ఈ డీజిల్ అవుట్లెట్లో రూ. 82 లక్షల అవినీతి జరిగిందని దీనిపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు నిస్పక్షపాతంగా వ్యవహరించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుని ఆ సొమ్మును రాబట్టాలి కానీ అమాయకులను సస్పెండ్ చేసి చేతులు దులుపుకోవటం సమంజసం కాదన్నారు. అన్యాయంగా సస్పెండ్ చేసిన సుందరయ్యను, మరో ఇద్దరిపై ఉన్న సస్పెన్షన్లను వెంటనే ఎత్తివేయాలని కోరారు. ఇలాంటి అవినీతి పనులు ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు తెస్తాయని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆయన కోరారు. లేనట్లయితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌ను ఉపసంహరించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు, నాయకులు నాగేశ్వరరావు, రిటైర్డ్ అసోసియేషన్ నాయకులు బి.డి.ఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు

అంగన్‌వాడీ సెంటర్లలో తనిఖీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: మండల పరిధిలోని అవనిగడ్డ 06 అంగన్వాడి సెంటర్, తిప్పపాలెం అంగన్వాడీ సెంటర్ ను ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం. ఎన్. రాణి తనిఖీలు చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లల గ్రోత్, బరువులను తనిఖీ చేశారు. టిహెచ్‌ఆర్, ఫుడ్ నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ సెంటర్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, టాయిలెట్లు క్లీన్ గా ఉండాలని సూచించారు. పిల్లలు పరిశుభ్రతను పాటించే విధానం సూచించడంతోపాటు పిల్లలకు ఆట, పాటలతో కూడిన విద్య నేర్పించాలన్నారు. ప్రతి అంగన్వాడీ సెంటర్లో తప్పనిసరిగా 90 శాతానికి పైగా అటెండెన్స్ ఉండాలన్నారు. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు అంగన్వాడీ సెంటర్లోనే ఉండాలన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా అవనిగడ్డ మండల సెక్టార్ సూపర్వైజర్ ఎండి సాహిద్ బేగం, అంగన్వాడీ కార్యకర్త పిజి. లక్ష్మి, హెల్పర్ జుబేదా బేగం పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు: పోరంకి టిడిపి కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 53 మందికి సుమారు 22 లక్షల 47వేల 579 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

ప్రజాశక్తి-కోడూరు: **కూటమి ప్రభుత్వంలో రైతు** సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు బండే శ్రీనివాసరావు ఉన్నారు. కోడూరు మెయిన్ చానల్ నుండి లింగారెడ్డిపాలెం, చినగుడుమోటులకు వెళ్లే ఎనిమిదో నెంబర్ పంట కాలువలో సాగునీటి సంఘం అధ్యక్షులు బొలిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు బొలిశెట్టి వెంకటేష్, మాజీ సర్పంచ్ కడవకొల్లు నాంచారయ్య, చింత పాండురంగారావు, కడవకొల్లు శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తరలింపునకు చర్యలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ధాన్యాన్ని సేకరించి తరలించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నామని రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని తహసీల్దార్ బి.లోకరాజు తెలిపారు. మంగళవారం ఆయన అంగలూరులో పర్యటించి రైతులతో మాట్లాడారు. మండలంలోని రైతులందరూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పండించిన ధాన్యమును జిపిఎస్ ఉన్న వాహనముల ద్వారా మిల్లులకు తరలించాలని రైతులకు ఆయన చెప్పారు. గన్నీ బ్యాగ్స్ (గోనె సంచులు) మండలములోని ప్రతి గ్రామంలో రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ధాన్యము తరలించేందుకు వాహనాలు అందుబాటులో లేనిచో వాతావరణ పరిస్థితుల రీత్యా రైతులు తమ గ్రామములలో ఏమైనా ధాన్యం రోడ్డపై ఆరపెట్టి ఉంటే

ఆందోళన చెందవద్దన్నారు. వాహన సదుపాయము ఏర్పాటు చేసి ధాన్యమును రైస్ మిల్ వద్దకు రవాణా చేయుటకు ఏమైనా ఇబ్బందులు ఉన్నచో మండల స్థాయిలో ప్రత్యేక అధికారులు తహశీల్దార్ బి.లోకరాజు(9908664630), వ్యవసాయ అధికారి ఎల్. సునీల్(8331056821)లకు ఫోన్ చేయాలన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం): రాజ్యాంగ విలువలను పరిరక్షించగలిగే వారినే చట్టసభలకు పంపడం ద్వారా మాత్రమే భారత రాజ్యాంగం ప్రయోజనాలు ప్రతిఒక్కరికీ అందుబాటులోకి వస్తాయని హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని ఏపీ ఎన్జీవో హోమ్‌లో ప్రముఖ న్యాయవాది అనుమోలు వెంకటేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం జరిగిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల స్టడీ సర్కిల్లో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలో ఉన్న పాలకులు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పరిపాలనను కొనసాగిస్తున్నారని ఆయన విమర్శ చేశారు. ఈ పరిస్థితిని మార్చడానికి, ప్రజలు ఈ విధానాన్ని అర్థం చేసుకుని, రాజ్యాంగం సక్రమంగా అమలు చేయబడేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా చైతన్యం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కర్రా వరప్రసాద్, స్టడీ సర్కిల్ కన్వీనర్ మరీదు వరప్రసాద్, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ కాటాల తనిఖీ

ప్రజాశక్తి-చల్లపల్లి: మండలంలో తూనికల కొలతల శాఖ అధికారులు మంగళవారం తనిఖీలు చేపట్టారు.గ్రామాల్లో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో ధాన్యం విక్రయ సమయాల్లో కాటాలలో మోసాలను నిరోధించే క్రమంలో అధికారులు తనిఖీ చేశారు.గ్రామీణ ప్రాంతాలలో ముఠా మేస్త్రిలు వేసే కాటాలలో తేడాలుఉంటున్నట్లు రైతాగం నుండి ఫిర్యాదులు వస్తున్న నేపద్యంలో మోసాలను నిరోదించే క్రమంలో తనిఖీచేసి ఎలక్ట్రానిక్ కాటాలను సరి చూశారు. మండలంలో యార్లగడ్డ వక్కలగడ్డ, చల్లపల్లి తదితర గ్రామాలలో మేస్త్రీలు, రైస్ మిల్లులు, దాన్యం కొనుగోలు కేంద్రాలలోని కాటాలను తూనికల కొలతల శాఖ అధికారులు

సరిచూశారు. కాటాలలో ఎలాంటి తేడాలు గమనించలేదని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తూనికల,కొలతల శాఖ ఇన్ స్పెక్టర్ ఈశ్వరరావు, శ్రీనివాసరావు, చల్లపల్లి వ్యవసాయ అధికారి కె.మురళీకృష్ణ పాల్గొన్నారు.

200 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

గన్నవరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 200 మంది లబ్ధిదారులకు మంగళవారం ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ దస్తావేజులు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ఇళ్ల నిర్మించుకున్న పేదలకు భూములను క్రమబద్ధీకరిస్తూ, రిజిస్ట్రేషన్ ఖర్చు లేకుండా ప్రభుత్వం వారికి పట్టాలు ఇస్తున్నట్లు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో అర్హులైన అందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఎఎంసి చైర్మన్ గూడపాటి నరసింహారావు, గన్నవరం, ఉంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసీ మోహన్, కొలుసు

ఇళ్ల పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ

రవీంద్ర గన్నవరం సర్పంచ్ పాలడుగు నాని, గన్నవరం వైస్ ఎంపిపి కొమ్మరాజు సుధీర్ పాల్గొన్నారు.

రైతు సర్వే పరిశీలన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం మండలంలోని సుల్తానగరం గ్రామంలో జరుగుతున్న రైతన్న మీకోసం సర్వేను మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని) మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూఈ సర్వేలో భాగంగా రైతు సేవా కేంద్రం అధికారులు రైతులు వద్దకే వెళ్లి రైతులకు వ్యవసాయం లో ఆధునిక టెక్నాలజీని ఏ విధంగా ఉపయోగించుకోవాలి, పురుగు ముందు తగ్గించి సేంద్రియ వ్యవసాయం ఏ విధంగా చేపట్టాలి తదితర విషయాలను తెలియచేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరియు స్థానిక నాయకులు చిట్టిబొమ్మ వనరాజు పాల్గొన్నారు.

తాగునీటి పథకం పనులు ముమ్మరం

ప్రజాశక్తి-పామర్రు: పామరు గ్రామపంచాయతీ పరిధిలోని రక్షిత మంచినీటి పథకం క్రింద వివిధ పనుల నిమిత్తం పామరు మండల పరిషత్ 15 ఫైనాన్స్ నిధుల నుండి 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని మండల పరిషత్ అధ్యక్షుడు దాసరి అశోక్ కుమార్ తెలిపారు. ఈ మేరకు స్థానిక గంగానమ్మ గుడి వద్ద అదేవిధంగా చల్లపల్లి రోడ్ లోని గహ సముదాయాల వద్ద జరుగుతున్న పనులను మంగళవారం నాడు వైస్ ఎంపీపీ ఆరుమళ్ళ రమాదేవి, గ్రామ సర్పంచ్ కేతువతు కస్తూరి లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి-పామర్రు: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించాలని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ అన్నారు.క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాంలో భాగంగా స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన వివో ప్రెసిడెంట,వైస్ ప్రెసిడెంట్ లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది.ఎంపీడీవో కే.జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పామర్రు: ఒంగోలులో జరిగిన కరాటే కుంగ్ ఫు 12వ జాతీయ ఛాంపియన్షిప్ పోటీలలో మండల పరిధి రాపర్ల గ్రామంలోని మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు 1వ తరగతికి చెందిన సిహెచ్ జై, 3వ తరగతికి చెందిన డి శ్రియన్ని, 4వ తరగతికి చెందిన జి సిద్ధార్థ,బి లోహిత స్వాలు విజేతలుగా నిలిచి బంగారు పథకం సాధించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ పుష్ప, ఉపాధ్యాయుడు శంకర్ బాబు విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.

కమిషనర్ ధ్యానచంద్ర పర్యటన

ప్రజాశక్తి-విజయవాడ: నగర పరిధిలోని వీధికుక్కలకు ఆహారం పెట్టే ప్రదేశాల సంఖ్యను పెంచాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. టిక్కిల్ రోడ్డు, మొగల్రాజపురం, మదర్ తెరిసా జంక్షన్, పిన్నమనేని పాలి క్లినిక్ రోడ్డు, లయోలా కాలేజ్ రోడ్డు, ఈఎస్ఐ హాస్పిటల్ రోడ్డు, వెటర్నరీ కాలనీ, గులాబీ తోట ప్రాంతాలను కమిషనర్ మంగళవారం పర్యటించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వీధి కుక్కలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆహారం పెట్టు ప్రదేశాలను నగర పరిధిలోని మరిన్ని పెంచాలని, జంతు ప్రేమికుల సౌజన్యంతో ఈ ప్రదేశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు. గుణదల ఈఎస్ఐ హాస్పిటల్ రోడ్డు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణనాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

సివిల్స్ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి
గిరిజన సంక్షేమాధికారి ఫణి ధూర్జటి

ప్రజాశక్తి-విజయవాడ : రాష్ట్రంలోని గిరిజన విద్యార్థులకు కల్పిస్తున్న సివిల్స్ ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి ఎం.ఫణిధూర్జటి కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షల కోసం ఉచిత శిక్షణా తరగతులకు అర్హులయిన అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తులను ఈ నెల 26వ తేదీలోపు అందజేయాలని కోరారు. ఈ నెల 27 నుంచి హాల్‌టికెట్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, ఈ నెల 30న దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. స్క్రీనింగ్ పరీక్షలో ఎంపికయిన అభ్యర్థులకు డిసెంబర్ 10వ తేదీ నుంచి శిక్షణా తరగతులు ప్రారంభవుతాయన్నారు. ఆసక్తి కలిగి, అర్హత ఉన్న అభ్యర్థులు సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఉచిత శిక్షణను రాష్ట్రంలోని విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం మూడు కేంద్రాల్లో శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. కుటుంబ ఆదాయం రూ. ఎనిమిది లక్షల లోపు ఉండాలని, రెగ్యులర్ డిగ్రీ అర్హత తప్పని సరి అని అన్నారు.అంతేగాక ఎన్‌టిఆర్ జిల్లా వాసులై ఉండాలని, డిగ్రీ పూర్తి చేసిన ఎస్‌టి కులానికి చెందిన వారై ఉండాలన్నారు. అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు రెండు పాటోలు, విద్య, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఆధార్, పాన్‌కార్డు తదితర జిరాక్స్ కాపీలను జతపరిచి, ఆన్‌లైన్‌లో ఆరఖాస్తులను సమర్పించాలన్నారు.

విభిన్న రీతిలో క్రిస్మస్ కేక్ తయారీ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : సెమీ క్రిస్మస్, క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని యునైటెడ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు ప్రత్యేకంగా తయారు చేసిన వార్షిక కేకు మిక్సింగ్ విశేషంగా ఆకట్టుకుంది. మాచవరంలోని నార్లవారి వీధిలో నిర్వహిస్తున్న యునైటెడ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, చెఫ్ సిబ్బంది పాల్గొని కేక్ మిక్సింగ్‌ను రూపొందించారు. డ్రై ఫ్రూట్స్, నట్స్, క్యాండీడ్ పీల్స్, సుగంధ మసాలా దినుసుల సంప్రదాయ మిక్స్‌తో ఆయా పదార్థాలను వైన్/రసాలతో మిళితం చేశారు. ఈ సందర్భంగా కాలేజ్ డైరెక్టర్ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ.. యునైటెడ్ కాలేజ్ ఆఫ్ హోటల్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ 2020లో ప్రారంభించామని నాటి నుండి ప్రతిఏటా క్రమం తప్పకుండా కేక్ మిక్సింగ్ తయారీని జరుపుతున్నామని తెలిపారు. ఇప్పటి రకు తమ కళాశాల నుండి వెయ్యికిపైగా విద్యార్థులు డొమెస్టిక్, ఇంటర్నేషనల్ ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుకు మంచి ఉద్యోగ భవిష్యత్తు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ కరస్పాండెంట్ కరీమా, ప్రిన్సిపాల్ జంపన జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

ప్రజాశక్తి - తిరువూరు : ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ తిరువూరులో విజయవంతంగా కొనసాగుతుంది. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నల్లగట్ల స్వామిదాస్ నాయకుల, కార్యకర్తలతో కలిసి మంగళవారం తిరువూరు బోసుబొమ్మ సెంటర్‌లో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా స్వామిదాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు డాక్టర్లు కావాలనే ప్రధాన లక్ష్యంతో జగన్మోహన్‌రెడ్డి మెడికల్ కళాశాలు నిర్మిస్తే కూటమి ప్రభుత్వం ఆ కాలేజీలను ప్రయివేటీకరణ చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎన్.సుధారాణి, కాలసాని నాగేశ్వరరావు, చిట్టిపోతుల లక్ష్మీనారాయణ, చలమాల సత్యనారాయణ, తంగిరాల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సాగు విధానాలకు సాంకేతికను జోడించాలి

- కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు (వత్సవాయి)

రానున్న ఐదేళ్లలో రైతును రాజును చేసేందుకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రీటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే ఐదు విధానాలతో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ.. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో కలిసి పెనుగంచిప్రోలు మండలం శనగపాడు రైతుసేవా కేంద్రంలో మంగళవారం జరిగిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతన్నా.. మీ కోసం కార్యక్రమం అమలు లక్ష్యాలను అధికారులు వివరించారు. వ్యవసాయ, అనుబంధ రంగాల వృద్ధికి ప్రభుత్వం చూపుతున్న చొరవను వివరిస్తూ ముఖ్యమంత్రి రాసిన లేఖను చదివి వినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో నేడు మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులను మార్చుకోవాలని, చిరుధాన్యాల సాగుతోపాటు ఉద్యాన పంటలపైనా దృష్టిసారించాలన్నారు. సాగుకు సాంకేతికత తోడైతే తిరుగుండదని.. అందుకే అగ్రీ టెక్ విధానాలను అనుసరించాలని సూచించారు. డ్రిప్, స్ప్రింకర్ల సేద్యాన్ని విస్తరించి, నీటి వినియోగ సామర్థ్యాన్ని 40 నుండి 50 శాతం వరకు పెంచి రైతు ఉత్పాదకతలో ప్రగతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అన్నదాతలు అగ్రీప్రెన్యూర్‌గా ఎదగాలని.. తమ ఉత్పత్తులకు విలువను జోడిస్తే మార్కెట్లో అధిక ధరలు లభిస్తాయన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్, పిఎం ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పంటల సాగుతో పాటు పాడి పశువుల పెంపకంపైనా దృష్టిసారించడం ద్వారా అదనపు ఆదాయాలను పొందవచ్చన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యాన పంటల సాగును ఉచితంగా చేపట్టవచ్చని.. అందువల్ల రైతులు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్‌డిఒ కె.బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి డిఎంఎఫ్ విజయకుమారి, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పారిశుధ్య మెరుగుదలకు కృషి : ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ప్రధాన కార్యాలయంలోని తమ చాంబర్లో సంబంధిత శాఖాధిపతులతో పారిశుధ్య నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, నగరం పరిశుభ్రంగా ఉంచాలని, వ్యర్థాలు ఎప్పటికప్పుడు సేకరించాలని, సేకరించిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు జిందాల్కు తొలగించాలని, రహదారులు పరిశుభ్రంగా ఉండాలని, ప్రధాన రహదారుల్లో ఏమైనా మరమ్మతులు ఉన్నచో వెంటనే వాటిని పూర్తి చెయ్యాలని, గుంతలు లేకుండా ప్యాచ్ వర్క్ లు ఎప్పటికప్పుడు పూర్తి చెయ్యాలని, నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అభివృద్ధి కార్యక్రమాలైనా, పారిశుధ్య నిర్వహణైనా సజావుగా జరగాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్) ఎ.శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగింపు

ప్రజాశక్తి-విజయవాడ : నగర పరిధిలో పలు ప్రాంతాల్లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను నగర కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్‌ప్లానింగ్ సిబ్బంది మంగళవారం తొలగించారు. స్కూ బ్రిడ్జ్ వద్ద సర్వీస్ రోడ్లోని డ్రైనేజ్ పై ఉన్న ఆక్రమణలు, కష్ణలంకలోని అనధికార కట్టడాలను పట్టణ ప్రణాళిక సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ నగర పరిధిలోని అక్రమ నిర్మాణాలు, నిబంధలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను తొలగించడం జరుగుతుందన్నారు. డ్రైనేజ్ పైనున్న ఆక్రమణలు, అనధికార కట్టడాలు తొలగిస్తున్నామని, ప్రత్యేకంగా వర్షపు నీరు రోడ్డుపైన నిల్వ ఉండకుండా డ్రైనేజ్ వ్యవస్థలో ఎటువంటి లోపాలు లేకుండా తీసుకుంటున్న చర్యలు లో భాగంగా డ్రైనేజ్ పై ఆక్రమణలను తొలగిస్తున్నామని అన్నారు. కావున ప్రజలు దీన్ని గమనించాలని, అనుమతి లేనిదే భవనాలు నిర్మించరాదని, ఆగస్టు 31, ఈ ఏడాది ఆగస్టు 31 నాటికి ఏవైన అనధికార భవనాలు నిర్మించినచో వెంటనే బిల్డింగ్ పినలైజేషన్ స్కీం ద్వారా దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని అన్నారు.

'థా పేస్ ఆఫ్ ద ఫేస్ లెస్' సినిమాకు విశేష ఆదరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ గాంధీనగర్‌లోని జయరాం థియేటర్‌లో ప్రదర్శించబడుతున్న 'థా పేస్ ఆఫ్ ద ఫేస్ లెస్' సినిమా ప్రేక్షకులను విశేషంగా అలరిస్తోందని సినిమా అభిమానులు తెలిపారు. సెయింట్ అన్స్ నర్సింగ్ కాలేజి విద్యార్థులు, ప్రార్థన మందిరాల ఫాదర్లు కలిసి మంగళవారం సినిమాను తిలకించారు. గిరిజన ప్రాంతాల్లో క్రిస్టియన్ మిషనరి సంస్థలు చేస్తున్న సేవలను సినిమాలో అద్భుతంగా చూపించారని వారు తెలిపారు. సిస్టర్ రాణీ యదార్థ గాధను 'ద ఫేస్ ఆఫ్ ద ఫేస్ లెస్' పేరిట తెరకెక్కించారని చెప్పారు. ఆమె జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ప్రజలందరూ సంతోషంగా ప్రేమ, క్షమ, గుణం కలిగి జీవించాలని, ఆమె జీవిత చరిత్ర ద్వారా ఇది తెలుస్తోందని చెప్పారు. ఈ సినిమా ప్రదర్శిస్తున్న థియేటర్ యజమానికి డిస్ట్రిబ్యూటర్ వారికి ఫాదర్లు, సిస్టర్లు కృతజ్ఞతలు తెలిపారు. ప్రదర్శనలో భాగంగా కృష్ణా జిల్లా, ఉభయ గోదావరి జిల్లాల్లో ప్రేక్షకుల కోసం ఉదయం, సాయంత్రం మాత్రమే ప్రదర్శిస్తున్నామని మురళీధర్, శాంతయ్యలు తెలిపారు.

పన్నులు పూర్తి స్థాయిలో వసూలు చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ: గతంలో ఉన్న రెసిడెన్షియల్ నుంచి కమర్షియల్‌గా మారినట్లయితే దాని కనుగుణంగా పన్ను విధించాలని డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) (డి.సి.ఆర్) జి సృజన అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ రెవెన్యూ సిబ్బందితో ఆమె మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిఆర్ సృజన మాట్లాడుతూ నగర పరిధిలోని వివిధ రకాల పన్నులను సత్వరమే పూర్తి స్థాయిలో వసూలు చేయాలని కోరారు. ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను, వాటర్ చార్జీలు, డ్రైనేజీ చార్జీలను సత్వరమే వసూలు చేయాలని కోరారు. ప్రతి ఇంటింటికీ వెళ్లి వారికున్న పన్ను మొత్తాన్ని వివరించి చెప్పాలన్నారు. వివిధ పరిధిలోని అన్ని ఖాళీ స్థలాలు, ఖాళీ స్థలాలుగానే ఉన్నాయా? లేదా? వాటి పైన ఇల్లు నిర్మించారా, ఒకవేళ ఇళ్లను నిర్మిస్తే వాటికి తగ్గట్టుగా ఖాళీ స్థలాల పన్నును ఇంటి పన్నుకి మార్చాలని, ఇంటి పన్నులు ఉన్న అసెస్మెంట్లకు నగరపాలక సంస్థ జారీ చేస్తున్న డిమాండ్‌కు తగ్గట్టుగా ఉందా? లేదా? ఒకవేళ అదనంగా రూములు నిర్మించినా, ఫ్లోర్లు నిర్మించినా, ఆ మార్పునకు తగ్గట్టుగా పన్నును మార్చాలని, రెసిడెన్షియల్‌గా ఉన్న ఆస్తి కమర్షియల్‌గా మారితే దానికి తగ్గట్టుగా పన్ను వేయాలన్నారు. అడ్మిన్ సెక్రటరీలు ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి కచ్చితంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రజలు కూడా సిబ్బంది తమ వద్దకు వచ్చినప్పుడు సహకరించాలని, పన్నులను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

కొండపల్లి మున్సిపల్ కమిషనర్‌గా వెంకటరత్నం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ కమిషనర్‌గా (ఎఫ్ఎసి) నియ మించినట్లుగా సోమవారం రాత్రి మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఇదే మున్సిపాలిటీలో మేనేజర్‌గా పని చేస్తున్న వి వెంకటరత్నంకు పుల్ అడిషనల్ చార్జ్ ఇస్తున్నట్లుగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. వెంకటరత్నం గతంలో తణుకు, తాడేపల్లి గూడెంలలో సీనియర్ అసిస్టెంట్‌గా, కోవూరులో మేనేజర్‌గా విధులు నిర్వహించారు. ఇటీవల కొండపల్లి మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం కమిషనర్‌గా పనిచేస్తున్న బి రమ్య కీర్తన విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ 3 కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

మోటో జి 57 ఫోన్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మొబైల్ టెక్నాలజీలో అగ్రగామి, ప్రముఖ ఎఐ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన మోటరోలా, తన ఉత్తమ బడ్జెట్ ఫోన్‌గీమోటో జీ 57 పవర్‌ను మార్కెట్లోకి విడుదల చేసినట్లు మోటోరోలా ఇంచార్జి కె.ఈశ్వర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం రూ.12,999 ధరకే విడుదల చేసినట్లు తెలిపారు. ఈ పరికరం మల్టీ-టాస్కింగ్ కోసం ప్రపంచంలోనే శక్తివంతమైన 1వ స్నాప్‌డ్రాగన్ ప్రాసెసర్ కలిగి ఉందన్నారు. అల్టిమేట్ ఫోటోగ్రఫీ అనుభవం కోసం సెగ్మెంట్‌లోని అత్యుత్తమ 50ఎంపి సోనీ 600 కెమెరా, స్లిమ్ డిజైన్‌తో సెగ్మెంట్‌లోని అత్యధిక సిలికాన్ కార్బన్ బ్యాటరీతో బడ్జెట్ వర్గాన్ని పునర్నిర్వచించిందని తెలిపారు. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ ప్రత్యేకత అని తెలిపారు .

ప్రతిభా పరీక్షల్లో రాణించిన 'శ్రీ నిధి' విద్యార్థులు

ప్రజాశక్తి - తిరువూరు : రాష్ట్ర స్థాయి తెలుగు, హిందీ ప్రతిభా పరీక్షల్లో తిరువూరు శ్రీనిధి స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ ఆర్.వెంకట నారాయణ తెలిపారు. హిందీ ప్రతిభా పరీక్షలో 10వ తరగతి విద్యార్థి ఎస్.కె. కౌసర్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించగా.. తెలుగు ప్రతిభా పరీక్షల్లో ఎన్‌టిఆర్ జిల్లా స్థాయిలో 10వ తరగతి విద్యార్థి టి.రమ్యశ్రీ ప్రథమ బహుమతి సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఇరువురు విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు కరస్పాండెంట్ ముత్యాల కిషోర్ బాబు, పిడి సునీల్, ప్రైమరీ స్కూల్ ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు జి.పద్మావతి, ఉపాధ్యాయులు అభినందించారు.